WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మార్చి 15, 2025 | సంపుటి - 21 | సంచిక 178 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

గ్రూప్ 3 ఫలితాలు విడుదల

హైదరాబాద్, మార్చి14(నినాదం): తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే.

వివరాలు 2లో..

24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

చర్చలు విఫలం కావడంతో సమ్మె యథాతథం



న్యూఢిల్లీ, నినాదం: బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి.

2

భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్, నినాదం: తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడి మృతి

- పోలీసుల చిత్రహింసలతోనే చనిపోయాడని బాధితుల ఆరోపణ

నిజామాబాద్, నినాదం: నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు.

2

మా బంగారం తుప్పు పడుతోంది

మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్

తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ

2లో..

భూములను అమ్మితే ఖబర్దార్

ప్రభుత్వం నోటిఫికేషన్‌ను రద్దు చేసుకోవాలి

- ఎవరు కొన్నా అడుగు పెట్టనివ్వం
- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్ ప్రతినిధి, నినాదం: గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబర్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు.

దాడులు రహస్యం.. పేర్లు గోప్యం

హాట్ టాపిక్‌గా జీరో మద్యం వ్యవహారం

- తేలని సూత్రదారులు.. పరారీలో పాత్రదారులు
- నామమాత్రంగా ఇద్దరి అరెస్ట్
- అధికారుల తీరుపై అనుమానాలు

2

చడీచప్పుడు లేకుండా సాగుతున్న జీరో మద్యం వ్యవహారం ప్రస్తుతం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. పక్క రాష్ట్రం నుంచి సరఫరా అవుతున్న ఈ మద్యం రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్నది. వెరసి లక్షల విలువైన దీన్ని అటవీ గ్రామాల్లో నిల్వ ఉంచటం ప్రత్యేకత సంతరించుకుంది. కాగా ఎక్సైజ్ అధికారులు మాత్రం రహస్యంగా దాడులు చేసి వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. ఇది పలు అనుమానాలకు తావిస్తున్నది.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఈ జీరో మద్యం రెండు రోజుల క్రితం జిల్లాలోని మహాముత్తారం మండలంలోనే వెలుగుచూడటం తీవ్ర చర్చనీయాంశమైంది. జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏఇఎస్ లింగాచారి ఆధ్వర్యంలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, ప్రొహిబిషన్ అధికారులు సంయుక్తంగా ఏకకాలంలో దాడులు నిర్వహించగా, మహాముత్తారంతో పాటు మండలంలోని అటవీ గ్రామాలైన కనుకూర్, సింగంపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో జీరో మద్యం వ్యవహారం బయటపడింది.

ఎవరా ఐదుగురు..?

జీరో మద్యం దందా బయటపడి రెండు రోజులు గడుస్తున్నా దిగుమతి చేసిన సూత్రదారులు, బెల్ట్‌షాపులకు సరఫరా చేసిన పాత్రదారుల పేర్లుమాత్రం బయటకు రావటటం లేదు. ఇదే అనేక అనుమానాలు తావిస్తోంది. సంబంధిత అధికారులు మాత్రం బెల్ట్‌షాపు నిర్వాహకులను

స్పీకర్‌నే నిందించి.. నిరసనలా?

చట్టసభలంటే విలువ లేని బీఆర్ఎస్

- అది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం.. సభను అవమానించడమే..
- గులాబీ పార్టీ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు.

2

హైదరాబాద్, నినాదం: స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అద్దంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి

ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

- 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' సీఎం తీరు..
- పంటలు ఎండిపోతున్నా పట్టించుకుంటలే..
- సీఎం రేవంత్ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, నినాదం: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు.

వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్‌కు ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్ ఎంపిక

ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అభినందనలు

హైదరాబాద్, నినాదం: భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్ వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు తెలంగాణ ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక అయ్యారు. స్టాటిస్టిక్స్ మరియు అనాలిటిక్స్ సంబంధించిన అంశంపై గత సంవత్సరం నుంచి ప్రపంచ బ్యాంకు ఫెలోషిప్ కోర్సు నిర్వహిస్తుంది.

పాఠశాలల పిల్లలను టార్గెట్ కిలేడీ

- మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం
- పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి..

2

వరంగల్, నినాదం: వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంత కాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది.

ఎల్కతుర్తిలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు

- మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్
- వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల స్టూడెంట్స్ కు అనువుగా ఉండేలా ఎల్కతుర్తి ఎంపిక

2

హనుమకొండ, నినాదం: హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది.

విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

2

హైదరాబాద్, నినాదం: ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు.

మరింత ఆలస్యం..

కొలిక్కిరాని తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి

- బీసీ నేతల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు
- జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?

2

న్యూఢిల్లీ, నినాదం: తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బీసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది.

పాఠశాలల పిల్లలను టార్గెట్ కిలేడీ

మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడిరది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామ వాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడిరచింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎల్కతుర్తిలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు..

ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టు పక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

దాడులు రహస్యం.. పేర్లు గోప్యం..

అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశామని, మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ ఐదుగురి పేర్లను మాత్రం మీడియాకు వెల్లడించక పోవడం వెనుక అంతర్యం ఏమిటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మద్యప్రదేశ్ నుంచి అసలు ఈ మద్యం బాటిళ్లను ఎవరు తెచ్చారనే అంశంపై అధికారులు ఎందుకు ఆరా తీయడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పాత్రధారులు వైన్ షాపు వర్కర్లే..

కాగా జిల్లాలోని ఓ వైన్ షాపులో పనిచేస్తున్న ఇద్దరు వర్కర్లే ఈ జీరో మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. వీరికి మధ్యప్రదేశ్ నుంచి ఇక్కడికి మద్యాన్ని ఎవరు తెచ్చిస్తున్నారనేది ఇప్పటి వరకు తేలలేదు. వెరసీ ఎక్సైజ్ అధికారులు సైతం సదరు వ్యవహారంపై ప్రత్యేక దృష్టిసారించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అంతా ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందా? అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే సూత్రదారులు, పాత్రదారుల పేర్లు బహిర్గతం కాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారనే సందేహాలూ వస్తున్నాయి వ్యవహారంలో సదరు వ్యక్తులను కాపాడాలనే అంటి అంటనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలోని రెండు బెల్ట్‌షాప్‌ల్లో మాత్రమే ఈ మద్యం లభ్యమైనట్లు అధికారులు ప్రకటించగా,ఈ జీరో మద్యం పెద్ద ఎత్తున్నే దిగుమతి అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో జీరో మధ్యాన్ని అక్రమార్కులు ఇంకా అనేక గ్రామాలకు సరఫరా చేసి ఉంటారని స్పష్టమవుతోంది. ఏదేమైనా ఈ జీరో మద్యం వ్యవహారం రాష్ట్ర స్థాయిలో సంచలనంగా మారింది.

పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడి మృతి

తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు. దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడి పందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడిరచారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

స్పీకర్‌నే నిందించి.. మళ్లీ నిరసనలా..?

వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు

ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన కారు.. డ్రైవర్‌కు గాయాలు

హైదరాబాద్, : మద్యంమత్తులో ఇటీవల జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గడిచిన నెలరోజుల వ్యవధిలో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. బడాబాబులు, వాళ్ల పిల్లలే అధికంగా రోడ్డు ప్రమాదాల బారీన పడుతున్నారు. అతిగా మద్యం తాగి కారు డ్రైవింగ్ చేయడం.. ఆ తర్వాత ప్రమాదాలు చేయడం ఇటీవల బాగా కామన్ అయిపోయింది. తాజాగా శుక్రవారం మరో కారు జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో ఉన్న సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫుట్ పాత్ పైకి కారు దూసుకెళ్లింది. అతివేగంతో, అజాగ్రత్తతో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను కారు ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో దూసుకొచ్చిన కారును చూసి స్థానికులు పరుగులు తీశారు. ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు..కారు ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలుస్తోంది.

గ్రూపు-3 ఫలితాలు విడుదల

రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్–1, గ్రూప్–2 రాతపరీక్షల మార్కులను వెల్లడిరచిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడిరచింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

న్యూఢిల్లీ, నినాదం:

బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24– 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి.

వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక

Massachusetts Institute of Technology (MIT) కోర్సు లో మాస్టర్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ లో చదువుకొని అందులో చేసిన ప్రాజెక్టు వర్క్ ప్రధాన ఆధారంగా ఈ ఫెలోషిప్ కు ఎంపిక చేశారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఫెలోషిప్ కోసం 2600 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 33 మంది ప్రభుత్వంలో పని చేసిన అధికారులను ఎంపికగా చేశారు. కాగా భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్ కావడం గమనార్హం. ఫెలోషిప్ లో భాగంగా వాషింగ్టన్ డిసీలో తొమ్మిది రోజుల పాటు నేరుగా ట్రైనింగ్ పొందేందుకు రావాలంటూ వరల్డ్ బ్యాంక్ అధికారులు కృష్ణ భాస్కర్ కు ఆహ్వానం పంపారు. ఆరు నెలల కోర్సులో భాగంగా ప్రత్యేక శిక్షణ తదుపరి డిజిటల్ అనుబంధంగా ఈ కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఫెలోషిప్ కు ఎంపికైన కృష్ణ భాస్కర్ అమెరికా వెళ్లడానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్సుకు సంబంధించిన వ్యయం మొత్తం వ్యయం మొత్తం వరల్డ్ బ్యాంక్ భరిస్తుంది. స్టాటిస్టిక్స్ మరియు అనాలటిక్స్ సంబంధించి అనుబంధాన్ని గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలో ప్రభుత్వ అధికారులను ప్రోత్సహించాలనేది వరల్డ్ బ్యాంక్ ఆలోచన. ఈనెల 18 నుంచి 27 వరకు అమెరికాలో ప్రత్యక్ష కోర్సు జరుగనుంది.

కృష్ణ భాస్కర్ కు ఉపముఖ్యమంత్రి అభినందనలు

ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు ఎంపికైన తన స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ను గురువారం అసెంబ్లీ ఆవరణలో అభినందించారు. భారత దేశ వ్యాప్తంగా ఒకే ఒకరు ఎంపిక కావడం అది మన రాష్ట్రానికి చెందిన ట్రాన్స్కో సీఎండి కావడం పై హర్షం వ్యక్తం చేశారు.

మరింత ఆలస్యం..

ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతో పాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు.

హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ భూములను అమ్మితే ఖబర్దార్

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మా బంగారం తుప్పు పడుతోంది

హైదరాబాద్, నినాదం:

ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ

ప్రభుత్వ జీతం... ప్రైవేట్ ప్రాక్టీస్..

- గల్లీకో ప్రైవేటు క్లినిక్స్
- సూర్యాపేట, నల్లగొండలో భారీగా..
- ప్రభుత్వ హాస్పిటల్స్ నుంచి రిఫర్
- ప్రైవేటు క్లినిక్ లోనే ఎక్కువ సమయం
- రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

కోదాడ, మార్చి 14(నినాదం న్యూస్):
వారంతా ప్రభుత్వ వైద్యులు.. ప్రభుత్వం నుంచి నెల నెలా జీతం తీసుకుంటున్నారు. వారు చేయాల్సిందల్లా.. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు వైద్యం చేయడమే. సర్కారు హాస్పిటల్లు బెస్టుగా నిలిపితే వారికి అదనంగా ప్రభుత్వం పారితోషికమూ ఇస్తున్నది. కానీ, ఇది చాలదన్నట్టు.. ప్రైవేటుగా క్లినిక్స్ పెట్టేసి అదనపు ఆదాయం సంపాదిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాటు. వైద్యులు సమయపాలన పాటించకపోయినా ఏ అధికారి అటువైపు కన్నెత్తి చూడటం లేదని, అసలు ప్రభుత్వ వైద్యుడు ఏ సమయానికి వచ్చినా అడిగే నాథుడే కరువయ్యాడనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, హుజూర్నగర్, నకిరేకల్ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు క్లినిక్స్ కుప్పలు తెప్పలుగా పెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో తమ సొంత క్లినిక్ లో వైద్య సేవలందిస్తుండటంతో.. ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులు మాత్రం వైద్యుడి కోసం గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితులు వచ్చాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

సూర్యాపేట, నల్లగొండలో అధికం..
ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాలుగా ఏర్పడ్డాయి. అయితే ఈ సమయంలో నల్లగొండ, సూర్యా పేట జిల్లాలకు మెడికల్ కాలేజీలు సైతం ఏర్పాటయ్యాయి. నల్లగొండలోజిల్లా కేంద్రాస్పత్రితో పాటు మెడికల్ కాలేజీలో పనిచేసే వైద్యులు, సూర్యాపే టలో జిల్లా ఆస్పత్రిలో పనిచేసేవారితో పాటు మెడికల్ కాలేజీలో పాఠాలు బోధించే వైద్యులు కొత్తగా ప్రైవేటు క్లినిక్స్ పేరుతో హాస్పిటల్లు రన్చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నా యి. నకిరేకల్ ప్రభుత్వ హాస్పిటల్లో, మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్లో పనిచేసే ఒకరిద్దరూ వైద్యులు సైతం సొంతంగా క్లినిక్స్ ఏర్పాటు చేసుకున్నారన్నట్లు తెలిసింది.

సొంత క్లినిక్ లోనే ఎక్కువ సమయం..
ప్రభుత్వ హాస్పిటల్స్ లో పనిచేసే వైద్యులు నెలకు రూ.లక్షల జీతం తీసుకుంటున్నప్పటికీ.. ఇక్కడి కంటే.. తమ ప్రైవేటు క్లినిక్స్ లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారట. ఒకరిద్దరూ ఓపీ పేషంట్లు క్లినిక్కు వచ్చారని అక్కడి సిబ్బంది ఫోన్ చేయగానే, ఇక్కడ వదిలేసి సొంత క్లినిక్కు పరుగులు తీస్తూ సొమ్ము చేసుకుంటున్నారని వినికిడి. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రోగులు మాత్రం గంటల తరబడి క్యూలైన్లలో నీరిక్షిస్తున్నామని చెబుతున్నారు. వైద్యుడు ఎక్కడికి వెళ్లాడని అడిగితే.. ప్రభుత్వ హాస్పిటల్ అంటే ఇలానే ఉంటుందని, ఫ్రీగా వైద్యం చేస్తుంటే.. ఆ మాత్రం వైద్యుడి కోసం ఎదురుచూడలేరా? అంటూ సిబ్బంది దురుసుగా సమాధానం చెబుతున్నారని తెలిసింది. దీంతో ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రోగులు నిరాశతో ప్రైవేటు ఆస్పత్రుల బాటపడుతున్నట్లు సమాచారం.

ప్రభుత్వం నుంచి ప్రైవేటుకు రిఫర్..
ప్రభుత్వ వైద్యులు ప్రైవేటుగా క్లినిక్ ను నిర్వహించడమే కాకుండా.. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన వారిని ఇక్కడ వసతులు సరిగా లేవని, కండీషన్ సీరియస్ గా ఉన్నదని పేర్కొంటూ... ప్రైవేటు ఆస్పత్రులకు రిఫర్ చేస్తుండటం గమనార్హం. సొంత క్లినిక్లు లేని వైద్యులు సైతం ప్రైవేటుకు రిఫర్ చేస్తే.. ఒక్కో కేసుకు రూ.2 వేల వరకు చెల్లిస్తున్నారన్న చర్చ జరుగుతున్నది. ప్రైవేట్ క్లినిక్లకు వెళ్లిన రోగుల జేబులు ఖాళీ చేస్తున్నా రని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రైవేటు క్లినిక్ ల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని, ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు క్లినిక్ ప్రాక్టీస్ను నియంత్రించాల్సిన వైద్యశాఖ ఉన్నతాధి కారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉల్లాసంగా రంగుల హోలీ

భీమదేవరపల్లి మార్చి 14 (నినాదం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హోలీ పండుగ వేడుకల్లో చిన్న పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకొని ఒకరిని ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు మండలంలోని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై దివ్య , పోలీసు సిబ్బందితో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామాలలో యువకులు కోడిగుడ్లు తో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ వేడుకల్లో పాల్గొన్న నాయకులు ఎల్తూరి ప్రభాకర్, మాదుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాదుగుల గోపి, తిరుపతి, చిరంజీవి, రామస్వామి, శ్రీనివాస్, రాజు, లింగయ్య, ప్రభాకర్, అలుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగివృద్ధురాలు ఆత్మహత్య

భీమదేవరపల్లి మార్చి 14 (నినాదం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో గుడెల్లి వెంకటమ్మ (70) అనే వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ గురువారం సా యంత్రం మృతిచెందింది. మృతురాలు పెద్ద కొడు కు గుడెల్లి మోహన్ పోలీసులకు పోలీసులకు ఇచ్చిన పిర్యాదు ప్రకారం.. వెంకటమ్మకు ఇద్దరు కుమారులు పెద్ద కొడుకు మోహన్ గ్రామంలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నాడు. చిన్న కుమారుడు కుమారస్వామి తన కుటుంబంతో రామకృష్ణాపూర్లో ఉంటున్నాడు. కాగా మృతు రాలు వెంకటమ్మ భర్తతో కలిసి గ్రామంలో కుమారులతో కాకుండా వేరుగా ఉంటున్నారు. వృద్ధా ప్యంలో తనను చూసేవారు లేరని బాధపడుతూ ఉండేది. ఈ క్రమంలో గురువారం ఉదయం ఇం ట్లో పురుగుల మందు తాగింది. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా గురువారం సాయంత్రం మృతిచెందింది. పెద్ద కుమారుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్ఐ దివ్య తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **13 మార్చి, 2025**న **లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) బొజ్జా లింగం, తండ్రి: బొజ్జా రాములు, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 2-5-147/3, సీతా నగర్, భువనగిరి, భువనగిరి-యాదాద్రి-508116, బి/ఓ: "మల్లికార్జున స్వామి కోకోనట్ ఆయిల్ సప్లై" యొక్క యజమాని, అదే విధంగా నివాసం చిరునామా కూడా, 9951159868. **2) నీలావతి బొజ్జా @ అలియాస్ పి నీలావతి, భర్త: బొజ్జా లింగం, తండ్రి: లేట్ జంగయ్య,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: చిరునామా-I: ఇం.నెం. 2-1-37, శిలా నగర్, భువనగిరి, నల్గొండ జిల్లా, భువనగిరి పోస్ట్, నల్గొండ-508116, చిరునామా-II: 18-8-401/27/5, ఉప్పుగూడ, నరహరి నగర్, ఫలక్‌నూమా, చార్మినార్, హైదరాబాద్-500053. **3) బొజ్జా స్వామి, తండ్రి: బొజ్జా రాములు,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 2-5-147/3, సీతా నగర్, భువనగిరి, భువనగిరి-యాదాద్రి -508116, బి/ఓ: "మల్లికార్జున స్వామి హోల్ సేల్ ఫర్ కోకోనట్ & ఆయిల్ మిల్" యొక్క యజమాని, నెం. 2-1-37, కుమ్మరివాడ, శిలా నగర్, భువనగిరి. **4) మల్లేశం సిరిపంగ, తండ్రి: మైసయ్య సిరిపంగ,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 2-5-136/3, సీతా నగర్, భువనగిరి, భువనగిరి, తుర్కపల్లి, నల్గొండ-508116, 9989077701. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు	రూ. 40,63,386/- (రూపాయలు నలభై లక్షల అరవై మూడు వేల మూడు వందల ఎనభై ఆరు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: VANASTF2303280006 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు: **శ్రీ బొజ్జా లింగం,** తనభాపెట్టబడిన దస్తావేజు తేది: 29.03.2023, తనభాపెట్టిన రిజిస్టర్డ్ దాక్యుమెంట్ నెం. 2563/2023, **భువనగిరి** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. భువనగిరి మున్సిపాలిటీ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మం॥ మరియు టౌన్‌లో నల్గొండ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళు రోడ్డు (కుమ్మరివాడ) వద్ద 125 చ॥గ॥లు లేదా 104.51 చ॥మీ॥ల విస్తీర్ణములో 470.81 చ॥అ॥ల ఎ.సి.సి. షీట్ రూఫ్ ఏరియా కలిగి ఉన్న రెండు గదులు మరియు ఓపెన్ యార్డ్‌తో కూడి ఉన్న ఇం.నెం. 2-1-37/ఉత్తర భాగము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** భువనగిరి ఫోర్ట్, **పడమర వైపు:** భువనగిరి నుండి నల్గొండ రోడ్డు (వాస్తవానికి: 100' వెడల్పు రోడ్డు), **ఉత్తరం వైపు:** దాకూరి కృష్ణ యొక్క గృహము (వాస్తవానికి: పొరుగువారి గృహం), **దక్షిణం వైపు:** ఇం.నెం. 2-1-37/దక్షిణ భాగము (వాస్తవానికి: యజమానుల అన్నదమ్ముల గృహము).

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రిఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: భువనగిరి
తేది: 13.03.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక పాలన అస్తవ్యస్తం...

ప్రజలకు కరువైన జవాబుదారితనం..

- గ్రామాల్లో పారిశుధ్యం దుర్భరం
- ఎండకు ఏండుతున్న పల్లె ప్రకృతి వనాలు..
- ప్రజా పరిషత్ కార్యాలయానికి పరిమితం అవుతున్న మండల స్థాయి అధికారులు


భానాపురం గ్రామంలోని ఐదవ వార్డులో చెత్తతో నిండిన కాలువ

కోదాడ, నినాదం :
సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నాయి. మండలంలోని గ్రామపంచాయతీలను ప్రత్యేకాధికారులు పట్టించుకోక పోవడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. పంచాయతీల నిర్వహణకు ఖర్చు విషయంలో ప్రత్యేకాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో భారమంతా ఆయా గ్రామాల కార్యదర్శులపైనే పడుతోంది. దీంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. హరితహారం మొక్కలు ఎండిపోతున్నాయి. నర్సరీల సంరక్షణ సరిగా జరగడం లేదు. అలాగే పలు గ్రామాల్లో వీధి దీపాలు కూడా సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక పాలనతో ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలో నిధులు లేక, ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని చేతులు దులుపుకుంటున్నారు.ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు, గ్రామానికి, మండలానికి ప్రత్యేక అధికారి, లను, నియమించినప్పటికీ పాలన గ్రామీణ ప్రాంతంలో అస్తవ్యస్తంగా తయారయింది. ఏ గ్రామంలో చూసినా పారిశుధ్యం లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది కనీస సౌకర్యాలు లేక గ్రామాల్లో తండాలలో ప్రజల సమస్యలతో ఇబ్బందులు గురవుతున్నారు.

మరుగున పడ్డ మురికి కాలువలు..
గ్రామాలలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోతే వీధుల గుండా నీటి నిల్వలు ఉండడం దోమలు విపరీతంగా పెరిగి ప్రజలకు వివరాలు పట్టించుకోకపోవడం నిదర్శనంగా మారింది. కనీసం తాగు నీటి సమస్య కూడా ప్రత్యేక అధికారులు తీర్చలేక సమయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తూ రోజులు గడుపుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో అభివృద్ధి అనే మాట కరువైపోయింది. మురికి కాలువలో పరిశుభ్రపరచకపోవడంతో, కంపు, వాసన కాటేస్తుంది. ప్రజలు ప్రత్యేక అధికారులకు వెళ్లి భాదను చెప్పుకుందామని వెళ్లేసరికి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఉందని జారుకుంటున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించకపోవడంతో గ్రామాలలో ఉన్న ఆర్ఎంపి, పీఎంపి, లకు, అదే అదనుగా, ప్రజలకు రక్త పరీక్షలు చేసుకోవాలని, మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు సంచరిస్తున్నట్లు మాటలు చెబుతూ ఆసరాగా కాసులు నింపుకుంటున్నారు.

వీధి దారుల వీరంగం..
గ్రామాలలో వీధి దారులలో కంపచెట్లతో, చెత్తతో మట్టి రోడ్లలో మనుషులు నడిచే పరిస్థితి దుస్థితి వచ్చింది. అత్యవసరమైతే తప్ప పాలన గడువకు ముందే, ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 2023 డిసెంబర్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఎప్పటినుంచి స్థానిక సంస్థలు అనే ఊసే లేకపోవడం ప్రజల్లో ప్రభుత్వంపై ఆందోళన మొదలైంది. అసలు ఎందుకు స్థానిక సంస్థలు నిర్వహించకపోవడం ఏమిటని గ్రామాలలోని ప్రజలు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది సుమారు 15 నెలల కాలంలో, స్థానిక ఎన్ని కలు లేక ఆరు మాసాల్లో అధికారులు కనుసైగలు ప్రత్యేక పాలన కొనసాగించవచ్చు కానీ, ఇంకా స్థానిక ఎన్నికలు వాయిదాలు వేయడం ఎన్నికల నిర్వహణ ఎప్పుడు అనేది స్పష్టత లేకుండా పోతుంది.

ప్రజల అవస్థలు పట్టించుకోని అధికారులు..
సూర్యాపేట జిల్లా లో ప్రత్యేక అధికారుల పాలనతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. అనంతగిరి మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక అధికారులు సమయపాలన పాటించకపోవడం మరియు నిధులు లేక అభివృద్ధి జరగడం లేదని ప్రజలకు కొంటె సాకులు చెబుతూ అధికారులు కొందరు ప్రజా సమస్యలను పక్కన పెడుతున్నారు. అనంతగిరి మండలంలోని మండల కేంద్రంతో పాటు, అమీనాబాద్ వెంకట్రాంపురం, పాలవరం ఖానాపురం గ్రామాలతో పాటు మిగిలిన పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని ప్రజల ఆరోపిస్తున్నారు. పాలవరం గ్రామంలో అంకమ్మ స్వామి రహదారిపై గ్రామపంచాయతీ పైపు లేని పగిలి పది రోజులు గడుస్తున్న అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో నీరు రహదారిపైకి చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తున్నాయని ప్రస్తుతం ఈ రహదారి రోడ్డు విస్తరణలో పనులు చేపట్టారని, అసలే రహదారి గుంతలు గుంతలు గా ఉన్న సమయంలో ఈ విధంగా పైపులు పగిలి పూర్తిస్థాయిలో నీరు చేరి వాహన రాకపోకలు దేవుడి ఎరుగు కనీసం నడిచేందుకు కూడా అవకాశం లేకుండా పోయిందని ప్రజల ఆరోపిస్తున్నారు. నీటి పైపులను ధ్వంసం అయిందని పలుమార్లు చెప్పిన సంబంధిత అధికారులు పెడచెవిన పెడుతున్నారని వారు ఆరోపించారు. గ్రామంలో అంకమ్మ జాతర ప్రారంభం కాబోతున్న సమయంలో ఈ విధంగా రహదారి మొత్తం బురదమయం కావడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు పేర్కొంటున్నారు. వెంకటాపురం గ్రామంలో సైతం ప్రతి వార్డులో డ్రైనేజీ పూడికలు తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఖానాపురం గ్రామంలోని ఐదవ వార్డులో డ్రైనేజీ పూడిక తీయడం లేదని సంబంధిత వార్డుకు చెందిన రెడ్డబోయిన వీరబాబు ఆరోపించారు. సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని వారు ఆరోపించారు. ఇలా ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొంది. మండల స్థాయి అధికారులు గ్రామాలలో పర్యటించిన దాఖలాలు కూడా ఎక్కడా కనిపించకపోవడంతో గ్రామాలలో ఎక్కడికక్కడ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పాలవరం గ్రామంలో పైపులైను లీకేజీ తో రహదారిపైకి నీరు.

ఆనందాల కేళి హోలీ

తూప్రాన్ , మార్చి 14 (నినాదం న్యూస్) :
తూప్రాన్ మున్సిపాలిటీలో హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. పండుగ సందర్భంగా యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. యువత రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థుల రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో యువకులు చిన్నారులు పాల్గొన్నారు .

బిఆర్ఎస్‌కు అధికార మత్తు వీడలేదు

అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు- మండిపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్

పెద్దపల్లి :
ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటి కీ కూడా ఆపార్టీ లీడర్లకు ఇంకా అహంకారం తగ్గలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వా మి అన్నారు. వారి తీరు చూస్తుంటే ఇంకా అధి కారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండి ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని విమర్శించారు. స్పీకర్ పదవిలో ఉన్నవారిని గౌరవించడం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి, దొంగతుర్తిలో వెంకటేశ్వర స్వామి వార్లను ధర్మపురి ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ 'స్పీకర్ పదవిలో ఉన్న వారిని అగౌర వపరిస్తే సస్పెండ్ చేసుడు న్యాయమే. రాష్ట్రా జకీయాలను నాశనం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు ఓడిరచారు. నిన్నఅసెంబ్లీలో దళితుడైన స్పీకర్ పై మాట్లాడిన తీరు దళితలపై మీ వ్యతిరేకత కనిపించింది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంది' అని తెలిపారు. 'గోపాల్ రావు పేట గ్రామంతోమా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. మీరు చూపే ప్రేమ మరువలేనిది. నేను ఎంపీగా ఉన్న రోజుల్లో ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయించా. గ్రామస్తుల కోరిక మేరకు విశాఖ ట్రస్ట్ నుంచి పాఠశాలల విద్యార్థులకు బెంచీలు అందించాం' అని వివేక్ తెలిపారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన పెద్దపల్లి పట్టణానికి చెందిన భూషణ్వేనా రమేష్ గౌడ్ కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య ఏర్పాటు చేసిన లంచ్ కు హాజరయ్యారు.

బాలయ్య ఇంటిముందు

కారు బీభత్సం

హైదరాబాద్: నగరంలోని జూబ్లీహిల్స్‌లో సినీనటుడు బాలకృష్ణ ఇంటి వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్-1 లో బాలయ్య ఇంటి ముందున్న ఫుట్‌పాత్ పైకి శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు వేగంతో దూసుకెళ్లి ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమైంది. అయితే, కారు డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఆ కారు.. మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 మీదుగా చెక్‌పోస్ట్ వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

అడవిలో అగ్ని ప్రమాదం

60 గొర్రె పిల్లలు మృత్యువాత

ఊట్కూర్, (నినాదం):
మండలంలోని ఓబులాపూర్ శివారు అడవిలో జరిగిన అగ్ని ప్రమాదంలో గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డ ఘటన చోటు చేసుకుంది. బాధిత గొర్రెల కాపరుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరులు కురువ అయ్యలప్ప, బలరాం, జన్నప్ప, ఎర్ర కొండప్ప, తిప్పన్న తమ గొర్రెలను మండలంలోని ఓబులాపురం శివారులో శుక్రవారం మేతకు వదిలారు. ఇదే క్రమంలో 70 వరకు గొర్రె పిల్లలను వెటర్నరీ అధికారి భీమ్ రెడ్డి వ్యవసాయ పొలంలో ఇనుప కంచె పెట్టి ఉంచారు. గొర్రె పిల్లలు కుక్కల బారిన పడకుండా రక్షణగా చుట్టూ పెద్ద మొత్తంలో ముళ్లకంచెను పెట్టడంతో ప్రమాదవశాత్తు ముళ్ళకంచెకు నిప్పంటుకొని దాదాపు 60 గొర్రె పిల్లలు ఘటనాస్థలిలోనే మృత్యువాత పడినట్లు యజమానులు తెలిపారు. గొర్రె

పిల్లలు మృత్యువాత పడిన ఘటనలో యజమానులకు రూ. 3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని మాదాసి కురవ సంఘం జిల్లా నాయకులు గోవిందప్ప, ఆశప్ప తెలిపారు. ఈ సందర్భంగా బాధిత గొర్రెల కాపరులను పరామర్శించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నటి రన్యారావుకు చుక్కెదురు

బెయిల్ పిటిషన్ తోసిపుచ్చిన కోర్టు

బెంగళూరు:
కన్నడ నటి రన్యారావుకు చుక్కెదురయ్యింది. దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకు వస్తూ రె

నేలవిడిచి సాము చేస్తున్న

పాలకులు !

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం.. పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖాజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకానానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

పలచబడిపోతున్న మానవ సంబంధాలు..

హద్దులు గీస్తున్న హోదా , డబ్బులు, అహం ,ఈర్ష్య.గత ముప్పై ఏళ్లుగా కుటుంబ సంబంధాలు మానవ సంబంధాలు లో వస్తున్న మార్పులను చాలా దగ్గరగా చూస్తూ వచ్చాము . పెద్దగా ఆస్తులు..చెప్పుకోదగ్గ ఆదాయ వనరులు.. సమాజంలో హోదా.. సౌకర్యాలు సౌఖ్యాలు పెద్దగా లేని రోజుల్లోనే మనుషుల మధ్య ఆప్యాయత అనుబంధాలు చక్కగా (చిక్కగా)వుండేవి.. ఒకరికి ఒకరు చేదోడుగా.. నిజాయితీగా అరమరికలు లేని సంబంధాలు కొనసాగించారు..

వున్నంతలో తృప్తిగా వున్నారు.. కష్టానికి సుఖానికి ఒకరికొకరు కలుసుకోవడం.. అందరం దగ్గర వాళ్ళం అనే అనుభూతి పుష్కలంగా వుండేది..కుటుంబంలో ఎవరి పిల్లలు అయినా ఏదైనా సాధిస్తే అది కుటుంబం మొత్తం ఉమ్మడిగా సంతోషం వ్యక్తం చేసేవారు.. మా మనవడు లేదా మనవరాలు..అని తాతలు.. మా మేనకోడలు లేదా మేనల్లుడు అని అమ్మమ్మ ఇంటివారు నానమ్మ ఇంటి వారు అందరూ గర్వంగా చెప్పుకునే వారు..కానీ ఎప్పుడైతే 1983-84 నుంచి కార్పొరేట్ కాలేజ్ సంస్కృతి పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే ఒక్కొక్కరు పిల్లలను చదివించడానికి ప్రియారిటీ ఇవ్వడం మొదలైందో.. ఎప్పుడైతే పిల్లలు కూడా ఒకరికి మించి ఒకరు అవకాశాలు అందిపుచ్చుకుంటూ.. కెరీర్ సృష్టించుకోవడం మొదలైందో..ఈ సంబంధాల్లో కూడా కాంపిటీషన్ మొదలైంది... పిల్లలో ఈర్ష్య, పెద్దల్లో అసూయ..మొదట్లో సక్సెస్ అయిన వారి కుటుంబాలలో మిగిలిన వారికి మార్గనిర్దేశనం చేసే వారు.. మిగిలిన వారికి అరమరికలు లేకుండా అండదండలు అందించే వారు.. తాము ఎదగడంతో పాటు తమ వారు కూడా ఎదగడం కోసం సహాయ పడ్డారు..కానీ ఎప్పుడైతే సర్వీస్ సెక్టార్ ప్రాముఖ్యత పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే వేగంగా కెరీర్ దొరకడం మొదలైందో.. వేగంగా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారడం మొదలైందో.. అంతకు ముందు కన్నా జీవితంలో సౌఖ్యాలు.. విలాసాలు.. పెరిగాయో ఎందుకో మనుషుల వ్యక్తిత్వం మరింత పరిణతి చెందాల్సిన దగ్గర రివర్స్ లో కుంచించుకు పోవడం మొదలైంది పక్కాగా సంబంధాలు పలుచపడటం

మొదలైంది.... అంతా కమర్షియల్ అయిపోయింది ఏ ఇద్దరు కలిసినా తమ పిల్లలు సాధించిన విజయాలు.. కొన్న ఆస్తులు.. చేయించుకున్న నగలు.. వారు పొందుతున్న సాలరీ ప్యాకేజ్.. వారు పొందుతున్న కంఫర్ట్ గురించి తప్ప..వెనుకటి రోజుల్లో లాగా ఆప్యాయంగా నోరారా పలకరించుకోవడమేతగ్గిపోయింది..పలకరించుకున్నా ఏదో మొక్కుబడిగానే... ఆనాటి రోజుల్లో ఇంట్లో కీడు జరిగినా..శుభకార్యం జరిగినా కనీసం 10 మంది చుట్టాలు వారం పది రోజుల ముందు నుంచే వచ్చి వుండేవారు.. తరువాత కూడా ఇంకో వారం రోజులు వుండేవారు..రాత్రి పూట ఆరుబయట మంచాలు వేసుకుని పొద్దుబోయిందాక చక్కగా కబుర్లు చెప్పుకుంటూ పడుకునే వారు..ఇప్పుడు ఎంత దగ్గర వారి కార్యక్రమం అయినా.. చేసే వారు కూడా ఆప్పో సొప్పో చేసి పక్క వాడి కన్నా ఘనంగా చేయాలి అని చూపించే శ్రద్ధ మన వాళ్ళను దగ్గరగా నిలుపుకుందాము అని మర్చిపోతున్నారు.

అటెండ్ అయ్యే వారు కూడా తమ అతిశయం చూపించుకోవడానికి.. తమ స్థితిలో వచ్చిన మార్పు చూపించుకోవడనికి ఇస్తున్న ప్రయారిటీ..పారదర్శక సంబంధాల కి ఇవ్వడం లేదు.. చాలా మొక్కుబడిగా ఆహ్వా నాలు హజరులు మిగిలిపోతున్నాయి..అందరికి పిల్లలు దూరంగా వుంటున్నా.. ఇరుగు పొరుగునే వుంటున్న రక్త సంబంధీకులు తో కూడా ఆత్మీయ అనుబంధాలు వుంచుకోవడం లేదు.. నిష్కారణంగా చిన్న చిన్న కారణాలు తోనే విపరీతమైన అహం అతిశయం తో వ్యవహరిస్తూ.. అందరికి అందరూ గిరిగీసుకుని బతకడానికి అలవాటు పడుతున్నారు..వయసు పెరిగే కొద్దీ ఓర్పు సహనం పెరగాల్సిన దగ్గర అసూయ ద్వేషాలు పెంచుకుంటున్నారు.. నూటికి 90% కుటుంబాలలో పిల్లలు దూరంగానే వుంటున్నారు.. వీళ్లకు పెద్దతనం.. ఒంటరి తనం.. అనారోగ్య సమస్యలు.. మనిషి తోడు అవసరం.. అయినా కొద్దిపాటి కూడా సర్దుబాటు ధోరణితో వుండడం లేదు.. విపరీతమైన స్వార్థం పక్క వాడి నీడ కూడా సహించడం లేదు.. దగ్గరి వాళ్ళ మధ్య కూడా గొడవలు.. మాట్లాడుకోక పోవడం.. షరా మాములు అయిపోయింది... సినిమాలో రాసిన ఓ చక్కని డైలాగ్ గుర్తుకొస్తుంది..... "మనం బాగున్నప్పుడు లెక్కలు చూసుకుని... కష్టాల్లో ఉన్నప్పుడు విలువలు మాట్లాడకూడదు" ,వీలైతే మనం బాగున్నప్పుడు కూడా అందరితో కలిసి ఉండాలి మన వారికీ అవసరమైన సహాయం అందించాలి. చాలా కుటుంబాలలో ఇప్పటికే మనుషులు పలచబడ్డారు.. వలసలు పుణ్యాన.. గత 60-70 సంవత్సరాలుగా అనుసరిస్తూ వచ్చిన ఫ్యామిలీ ప్లానింగ్ వల్ల ఇప్పటికే కుటుంబాల సైజ్ తగ్గిపోయింది.. దానికి తోడు కేవలం కూడూ గుడ్డా కూడా పెట్టని ఈ అడ్డు గోడలు పర్యవసానం..

బాధాకరమైన విషయం ఏంటంటే ఒక వేళ పిల్లలు కజిన్స్ మన రూట్స్ కాపాడుకుందాం అనుకున్నా.. రిలేషన్స్‌లో ఎమోషన్ వుంచుకుందామనుకున్నా మెజారిటీ కుటుంబాలలో పెద్ద వాళ్ళు దూరిపోయి అగాధం పెంచుతున్నారు.. చిన్నప్పటి మా రోజులే బంగారపు రోజులు అనిపిస్తున్నాయి..నేడు పిల్లలకు అసలు కుటుంబ సంబంధాలు పరిచయం చేయడం ఇన్వాల్వ్ చేయడం ఎప్పుడైతే తగ్గిపోయిందో.. రేపటి రోజున మన తరువాత మన పిల్లలకు మన అనే వారే లేని.. మిగలని పరిస్థితి సృష్టిస్తున్నాము.. నీ ఇంటికి వస్తే ఏమి పెడతావు? నా ఇంటికి వస్తె ఏమి తెస్తావు అన్న భావన నుంచి కొద్దిపాటి అయినా మార్పు చెందాలి.. అందరూ కొద్దిగా ఆలోచించండి.. మన కుటుంబాల్ని మనమే ఎడం చేసుకుంటూ.. మనలో మనమే దూరం పెంచుకుంటూ ఇంకా సమాజం నుంచి మనం ఏమి ఆశిస్తాము..ఎవ్వరికీ వారు గుండెల మీద చేయి వేసుకుని చెప్పండి.. మన చిన్ననాడు మనం ఏమేమి పొందాము నేడు మన పిల్లలకు ఏమేమి దూరం చేస్తున్నాము? ఇప్పటికే చాలా మంది పెద్దవారు వెళ్ళిపోయారు.. మనకి ఎంత టైం వుంటుందో తెలియదు.. మనం సక్రమంగా ఆరోగ్యంగా వున్నప్పుడే కనీసం మన వాళ్ళ దగ్గర అయినా పనికిమాలిన అహం, అతిశయం, వదిలివెళ్ళుదాం.

- కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9848445134

వినియోగదారుడే 'రారాజు'..

అయ్యేదెప్పుడు.?

మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా..

మన దేశం 2047 చివరి నాటికి వికసిత భారత దేశంగా అవతరించాలంటే ముందుగా దేశం ఆర్థికపథంలో దూసుకుపోవాలి. దీనికి గాను ప్రజలకు అవసరమైన వస్తోత్పత్తి జోరుగా జరగడంతోపాటు, అంతే వేగంతో అవి అమ్ముడు పోవాలి. వస్తువుల నాణ్యత, సేవల విషయంలో వినియోగదారుడు సంతృప్తి చెందితేనే ఇలా జరుగుతుంది. అలా కానప్పుడు ఆర్థిక వృద్ధి మందగమనంలో కొనసాగుతుంది. ఇక్కడ ఉత్పత్తి అంటే వస్తువులు, సేవలు అని అర్థం. కొంత మంది విక్రేతలు వినియోగదారులకు విక్రయించి చేతులు దులుపుకుంటున్నారు. అలా కాకుండా ఉత్పత్తిదారులు వినియోగదారులకు కొన్ని హామీలు ఇవ్వవలసి ఉంటుంది. అవి గ్యారంటీ లేదా వారంటీ రూపంలో ఉండొచ్చు. కానీ చైతన్యం లేకపోవడం వలన వినియోగదారుడు కొన్ని సార్లు నష్టపోతున్నాడు.

వినియోగదారుడు అంటే ఎవరు ?

సూక్ష్మంగా చెప్పాలంటే మార్కెట్లో ఆర్థిక, వ్యాపార, ప్రచార రంగాలలో సంస్థలు ఉత్పత్తి చేసే వస్తువులు, వారి సేవలను వినియోగించుకునే వ్యక్తిగా వినియోగదారుడుగా నిర్వచించబడతాడు. ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారు. తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదు.

హక్కుల దినోత్సవం:

ప్రతి సంవత్సరం మార్చి 15వ తేదీ నాడు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణిస్తారు. ఈ రోజు అనేది అంతర్జాతీయ వినియోగదారుల ఉద్యమంలో వేడుక, సంఘీభావాన్ని సూచించే వార్షిక అంతర్జాతీయ కార్యక్రమం. వినియోగదారుల హక్కులను గౌరవించాలని, రక్షించాలని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం మార్కెట్ దుర్వినియోగాలు, ఆ హక్కులను బలహీనపరిచే సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే అవకాశాన్ని కూడా ఇస్తుంది.

2025 కోసం థీమ్:

ఈ ఏడాది ఇతివృత్తంగా "స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన"గా తీసుకున్నారు.

ఈ పరివర్తనలు ప్రజల ప్రాథమిక హక్కులు, అవసరాలను పరిరక్షించేటప్పుడు స్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలను అందరి వినియోగదారులకు అందుబాటులో సరసమైన ధరకు అందించాల్సిన తక్షణ అవసరాన్ని ఈ థీమ్ ప్రతిబింబిస్తుంది. అత్యంత వేడిగా గత దశాబ్దం నమోదైంది. అనేక దేశాలలో తీవ్రమైన వాతావరణం నిత్యకృత్యంగా మారింది. ఇది జీవితాలను జీవనోపాధిని దెబ్బతీసింది. అదే సమయంలో, జీవవైవిధ్య నష్టం, కాలుష్యం భూమితోపాటుగా మానవ ఆరోగ్యానికి పెరుగుతున్న ముప్పును కలిగిస్తున్నాయి. ఈ సంక్షోభాల ప్రభావం పర్యావరణపరంగానే కాకుండా ఆర్థికంగా, సామాజికంగా కూడా ఉండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిని దెబ్బ తీసింది. మనం తినే విధానం, ప్రయాణించే విధానం, మన ఇళ్లను వేడి చేయడం, చల్లబరచడం, విద్యుత్తును అందించడం, మనం కొనుగోలు చేసి ఉపయోగించే ఉత్పత్తులు, సేవలలో

ప్రాథమిక మార్పులు చేయాల్సి ఉంటుంది. అయినప్పటికీ వినియోగదారులకు స్థిరమైన, ఆరోగ్యకరమైన ఎంపికలను మరింత అందుబాటులో ఉంచడం, సరసమైనదిగా చేయడం చాలా అవసరం. ఈ పరివర్తన ప్రజల ప్రాథమిక హక్కులు, అవసరాలను దెబ్బ తీయకుండా ప్రజలకు స్థిరమైన జీవనశైలిని అందించే పురోగతికి అవకాశాన్ని కలిగిస్తుంది.

వినియోగదారుల హక్కులు:

భద్రత హక్కు:

ప్రాణానికి, ఆస్తికి ప్రమాదకరమైన వస్తువులు, సేవల మార్కెటింగ్ నుండి రక్షణ పొందే హక్కు ఇది. కొనుగోలు చేసిన వస్తువులు, సేవలు వారి తక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా తీర్చాలి. కొనుగోలు చేసే ముందు వినియోగదారులు ఉత్పత్తుల నాణ్యతను అలాగే ఉత్పత్తులు సేవల హామీని నొక్కి చెప్పాలి.

ఎంచుకునే హక్కు:

పోటీ ధరలకు వివిధ రకాల వస్తువులు, సేవలను పొందే అవకాశం ఉన్న చోట హామీ పొందే హక్కు. గుత్తాధిపత్యాల విషయంలో, సరసమైన ధరకు సంతృప్తికరమైన నాణ్యత, సేవను పొందే హక్కు దీని అర్థం.

సమాచారం పొందే హక్కు:

అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుండి వినియోగదారుని రక్షించడానికి వస్తువుల నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ప్రమాణం, ధర గురించి తెలుసుకునే హక్కు. వినియోగదారుడు ఎంపిక చేసుకునే ముందు లేదా నిర్ణయం తీసుకునే ముందు ఉత్పత్తి లేదా సేవ గురించి మొత్తం సమాచారాన్ని పొందాలని పట్టుబట్టాలి. ఇది అతను తెలివిగా, బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి అధిక పీడన అమ్మకపు పద్ధతులకు బలైపోకుండా ఉండటానికి వీలు కల్పిస్తుంది.

విద్య హక్కు:

జీవితాంతం సమాచారం ఉన్న వినియోగదారుడిగా ఉండటానికి జ్ఞానం, నైపుణ్యాన్ని పొందే హక్కు దీని అర్థం. వినియోగదారుల అజ్ఞానం, ముఖ్యంగా గ్రామీణ వినియోగదారుల అజ్ఞానం వారి దోపిడీకి ప్రధానంగా బాధ్యత వహిస్తుంది. వారు తమ హక్కులను తెలుసుకోవాలి. వాటిని సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే నిజమైన వినియోగదారుల రక్షణ విజయంతో సాధించబడుతుంది.

వినిపించే హక్కు:

దీని అర్థం వినియోగదారుల ప్రయోజనాలను తగిన వేదికలలో పరిగణనలోకి తీసుకుంటారు. వినియోగదారుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి ఏర్పడిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించే హక్కు కూడా ఇందులో ఉంది. వినియోగదారులు రాజకీయేతర, వాణిజ్యేతర వినియోగదారు సంస్థలను ఏర్పాటు చేయాలి. వీటిని ప్రభుత్వం, ఇతర సంస్థలు వినియోగదారులకు సంబంధించిన విషయాలలో ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో ప్రాతినిధ్యం వహించవచ్చు.

పరిష్కారాన్ని కోరే హక్కు:

అన్యాయమైన వాణిజ్య పద్ధతులు లేదా వినియోగదారులను అన్యాయంగా దోపిడీ చేయడంపై పరిష్కారం కోరే హక్కు దీని అర్థం. ఇందులో వినియోగదారుల నిజమైన ఫిర్యాదులను న్యాయంగా పరిష్కరించే హక్కు కూడా ఉంటుంది. వినియోగదారులు తమ నిజమైన ఫిర్యాదుల కోసం ఫిర్యాదు చేయాలి. చాలా సార్లు వారి ఫిర్యాదు విలువ తక్కువగా ఉండవచ్చు కానీ మొత్తం సమాజంపై దాని ప్రభావం చాలా పెద్దదిగా ఉండవచ్చు. వారు తమ ఫిర్యాదుల పరిష్కారం కోసం వినియోగదారుల సంస్థల సహాయం కూడా తీసుకోవచ్చు.

మార్కెట్లు ప్రపంచీకరణ చెందుతున్నందున, తయారీదారు, తుది వినియోగదారు మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని దూరం చేయడం, కొనుగోలు తర్వాత ఫిర్యాదులను బలమైన పరిష్కార వ్యవస్థ ద్వారా వినాలి. దీని కోసం, వినియోగదారుల వివాదాల పరిష్కార సంస్థలు (కన్స్యూమర్ ఫోరమ్‌లు లేదా వినియోగదారుల కోర్టులు అని ప్రసిద్ధి చెందాయి) చట్టం ప్రకారం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వినియోగదారుల ఫిర్యాదులకు వ్యతిరేకంగా సరళమైన చవకైన త్వరిత పరిష్కారాన్ని అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయి.

వినియోగదారుల బాధ్యతలు:

కొనుగోలు చేసే ముందు వినియోగదారుడు ఉత్పత్తులు, సేవల భద్రత, నాణ్యతను గుర్తుంచుకోవాలి. తమకు ఏమి కావాలో, అవసరమైన దాని గురించి బాగా శ్రద్ధ వహించాలి. వ్యాపారులకు వారు ఖచ్చితంగా ఏమి కోరుకుంటున్నారో చెప్పాలి. వస్తువులు లేదా సేవల పట్ల వారి అసంతృప్తిని నిజాయితీగా న్యాయమైన రీతిలో వ్యక్తం చేయడం, దాఖలు చేయడం వినియోగదారు బాధ్యత.

- జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

వినియోగదారుల రక్షణ చట్టాలు :

ముఖ్యంగా ప్రపంచీకరణ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, ఇ-కామర్స్ మార్కెట్లు మొదలైన కొత్త యుగంలో వినియోగదారుల రక్షణ కోసం నిబంధనలను మరింత బలోపేతం చేయడానికి, వినియోగదారుల రక్షణ చట్టం 1986 స్థానంలో వినియోగదారుల రక్షణ చట్టం 2019 రూపొందించబడింది. వినియోగదారుల రక్షణ చట్టం 2019 దాని పరిధిలోని ఇ-కామర్స్ లావాదేవీలను స్పష్టంగా కలిగి ఉంటుంది. డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ నెట్‌వర్క్ ద్వారా డిజిటల్ ఉత్పత్తులతో సహా వస్తువులు లేదా సేవలను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం ఇ-కామర్స్‌గా నిర్వచించబడింది. ప్రజలు, వినియోగదారుల ప్రయోజనాలకు హాని కలిగించే తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన విషయాలను నియంత్రించడానికి 24.07.2020 నుండి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ స్థాపించబడింది. ప్రకటనల ఆమోదం కోసం తగిన శ్రద్ధ అవసరం, తద్వారా ఒక ప్రకటనలో అటువంటి ఆమోదం అటువంటి ప్రాతినిధ్యం వహించే వ్యక్తి, సమూహం లేదా సంస్థ యొక్క నిజమైన, సహేతుకమైన ప్రస్తుత అభిప్రాయాన్ని ప్రతిబింబించాలి. దాని గురించి తగిన సమాచారం లేదా అనుభవంపై ఆధారపడి ఉండాలి. గుర్తించబడిన వస్తువులు, ఉత్పత్తి లేదా సేవతో పాటు మోసపూరితంగా ఉండకూడదు. ఇంకా వినియోగ దారులు ఆర్థిక మోసం, ఉద్యోగ మోసం వైవాహిక మోసాల నుండి రక్షణ కలిగిస్తుంది.

ఫెడరల్ కోర్టు తీర్పుపై..

సుప్రీంకు ట్రంప్

వాషింగ్టన్, మార్చి14(నినాదం న్యూస్): జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యంగబద్ధమా..?కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ పక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే

సంక్షేమ పథకాల్లో..

ఎక్కడా వివక్షలేదు

- పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు
- వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు
- నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం
- గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి
- పీఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, మార్చి14(నినాదం న్యూస్): ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతో పాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.

నోరు అదుపులో పెట్టుకోకుంటే..

జగన్‌కు పట్టిన గతే

- కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు
- ప్రజల సంక్షేమమే పవన్‌కళ్యాణ్ లక్ష్యం
- రాబోయే 20 ఏళ్లలో ఏపీ స్వర్ణయుగం సాధిస్తుంది
- పిఠాపురం జనసేన జయకేతన సభలో నాగబాబు

పిఠాపురం, మార్చి14(నినాదం న్యూస్): పిఠాపురం ప్రజలు, జన సైనికులకు రుణపడి ఉన్నామని జనసేన ముఖ్యనేత, ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం సమీపంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన 'జయ కేతనం' సభలో నాగబాబు మాట్లాడుతూ.... 'నాయకులు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం జరుగుతుందో చూశాం. నోటిదురుసు ఉన్న నేతకు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాజకీయాల్లో జాగ్రత్తగా మాట్లాడాలని పవన్ చెప్పారు. జగన్ లాంటి హాస్యనటులు ఎన్నో కలలు కన్నారు. మరో 20 ఏళ్ల వరకు జగన్ కలలు కంటూనే ఉండాలని నా సలహా అంటూ చలోక్తులు విసిరారు. జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళలకు జనసేన 12వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.అధికారం వచ్చింది కదా అని నేతలెవరూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని సలహా ఇచ్చారు. పవన్ కల్యాణ్ క్రమశిక్షణ కలిగిన నేత. 12 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఆయన ఎదుర్కొన్నారు. పిఠాపురంలో ఘన విజయం సాధిస్తామని పవన్‌కు ముందే తెలుసు. రాబోయే 20 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణయుగం చూడబోతోంది. పదవులు వచ్చినా, రాకపోయినా ఆయనకు సేవలు చేస్తాం. ప్రజలు బాగోగులు చూసే వ్యక్తి పవన్. అడగకుండానే వరాలు ఇచ్చేది వ్యక్తి పవన్. జనసేనకు ప్రాణవాయువు కార్యకర్తలు, వీర మహిళలు. పవన్‌లా గొప్ప వ్యక్తి కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలని' చెప్పారు.ప్రజల బాగోగులు చూసే వ్యక్తి పవన్ కల్యాణ్. అలాంటి ఒక గొప్ప వ్యక్తిగా కావాలి.. లేకుంటే ఆయనకు అనుచరుడిగా ఉండాలి. వచ్చే రెండు, మూడు తరాల గురించి ఆలోచించే వ్యక్తి పవన్. దేవుడు అడిగితేనే వరాలిస్తాడు.. కానీ, ఆయన అడగకుండానే వరాలిస్తారు. నాకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిన పవన్‌కు కృతజ్ఞతలు. జనసైనికుడిని అని చెప్పుకొనేందుకు గర్వ పడుతున్నా. పిఠాపురంలో పవన్ విజయానికి తానే కారణమని ఎవరైనా అనుకుంటే అది వారి కర్మ' అని నాగబాబు అన్నారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా 12 ఏళ్ల జన సేన ప్రస్థానంపై ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని వేదికపై ప్రదర్శించారు. జనసేన పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, పవన్ అభిమానులు భారీగా తరలివచ్చారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తల కోసం ప్రత్యేక గ్యాలరీలను పార్టీ వర్గాలు ఏర్పాటు చేశాయి. ఒక్కో గ్యాలరీలో సుమారు 2,500 మంది కూర్చొనేలా సిద్ధం చేశారు. అయినా భారీగా కార్యకర్తలు తరలిరావడంతో సభా ప్రాంగణం బయటే పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు నిలిచిపోయారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

- శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్

అమరావతి, మార్చి14(నినాదం న్యూస్): జన'సేవా' నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. 'జనసేన 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నకు అభినందనలు. జనసేన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఏపీ ఆర్థిక, సామాజిక వృద్ధికి జనసేన నిబద్ధత ప్రశంసనీయం. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సులో జనసేనపాత్ర అందరికీ ఉజ్వల భవిష్యత్తును ప్రేరేపిస్తుంది' అని ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన ఆవిర్భావ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి జనసైనికులు తరలి వచ్చారు. దీంతో పిఠాపురం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.

శరవేగంగా..

అమరావతి పునర్నిర్మాణం

- ప్రారంభ పనులకు ప్రధాని మోడీకి ఆహ్వానం

అమరావతి, మార్చి14(నినాదం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. గతంలో నిలిచిపోయిన రాజధాని అమరావతి పునఃనిర్మాణంపై దృష్టి పెట్టింది.. ఇప్పటికే అన్ని అడ్డంకులను అధిగమించి.. రాజధాని పనుల ప్రారంభానికి సిద్ధం అవుతోంది.. ఈ నేపథ్యంలో అమరావతి పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీని ప్రభుత్వం ఆహ్వానించింది.. మొన్న ఢిల్లీ టూర్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించారు.. ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉండడంతో ప్రధాని నరేంద్ర మోడీ చేత మళ్లీ రాజధాని ప్రారంభోత్సవం చేయించాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు.. దీని కోసం వచ్చే నెలలో రెండు తేదీలను పరిశీలిస్తోంది ఏపీ ప్రభుత్వం.. అయితే, ప్రధాని మోడీ ఇచ్చే అపాయింట్‌మెంట్ ప్రకారం.. అందులో ఏదో ఒక డేట్ ఫిక్స్ అవుతుందంటున్నాయి ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా వచ్చే నెల మూడో వారంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందంటున్నాయి ఏపీ ప్రభుత్వ వర్గాలు.. రాజధాని అమరావతి ప్రాంతంలో నవ నగరాల నిర్మాణంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.. స్పోర్ట్స్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీల్లో ఏదో ఒకటి ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది.. కాగా, రాజధాని అమరావతిలో మొత్తం రూ. 64,721 కోట్లతో 73 పనులను అంచనా వేసింది ఏపీ ప్రభుత్వం.. ఆ 73 పనుల్లో 63 పనులకు టెండర్లు పూర్తి చేశామని ఇప్పటికే మంత్రి నారాయణ వెల్లడించారు.. వాటి విలువ రూ. 39,678 కోట్లని తెలిపిన విషయం విదితమే.. అమరావతి నిర్మాణాలపై అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన ఆయన.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల భవనాల నిర్మాణాలు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని.. సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపి సంస్థలకు లేఖలు ఇస్తామని పేర్కొన్నారు.. మొత్తంగా అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్, ఏడీబీ రూ. 13,400 కోట్లు ఇవ్వడానికి అనుమతి ఇచ్చాయని.. కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రూ. 5 వేల కోట్లు, హడ్కో నుంచి రూ. 11 వేల కోట్లు అనుమతివచ్చిందని తెలిపారు.. ఇక, కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ కింద రూ. 1560 కోట్లు ఇస్తుందని కూడా మంత్రి నారాయణ వెల్లడించిన విషయం విధితమే..

మంగళగిరి రూపురేఖలు మారుస్తా..

- అభివృద్ధి పనులతో అద్దంలా తీర్చిదిద్దుతా..
- గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటాం
- మంత్రి లోకేశ్

గుంటూరు, మార్చి14(నినాదం న్యూస్): ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనను గెలిపించిన మంగళగిరి వాసులకు జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలను రానున్న వంద రోజుల్లో ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. భూగర్భ డ్రైనేజీ, నడుమూరు ఫ్లై ఓవర్ పనులు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. ఎర్రబాలెంలో జైనుల ఆధ్వర్యంలో నిర్మించిన భగవాన్ మహవీర్ గోశాలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. హోలీ సందర్భంగా చిన్నారులకు లోకేశ్ రంగులు పూశారు. అనంతరం రమేశ్ జైన్ ఆధ్వర్యంలో నారా లోకేశ్, పెమ్మసాని చంద్రశేఖర్‌ను మార్వాడీలు ఘనంగా సన్మానించారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న వంద రోజుల్లో మంగళగిరి ప్రజలు ఊహించని రేంజ్ లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. రహదారులు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారు. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకుంటానని.. రాబోయే ఐదేళ్లలో మంగళగిరి రూపు రేఖలు మారుస్తానని తెలిపారు. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తన మీద ఉందన్నారు. గత ప్రభుత్వం మంగళగిరిని పట్టించుకోకుండా అన్యాయం చేసిందన్నారు. రాబోయే వంద రోజుల్లో మంగళగిరిని పూర్తిగా మార్చేస్తామని వివరించారు. విద్యాశాఖలో తాము చేస్తున్న మార్పులు చూసి అంతా మెచ్చుకుంటున్నట్టు తెలిపారు. ఏపీలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యం అని.. ఏ ప్రాంతం మీద తమకు వివక్ష లేదన్నారు. తమకు గొప్పలు చెప్పుకునే అలవాటు లేదని.. రాబోయే రోజుల్లో ఏపీ రాజధాని పనులు చాలా వరకు పూర్తవుతాయన్నారు.

గోశాలను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మంగళగిరి, మార్చి14(నినాదం న్యూస్): మంగళగిరికి మంత్రి నారా లోకేష్ హామీల వర్షం కురిపించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం, యర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో భగవాన్ మహావీర్ గోశాల సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన గోశాలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఏపీలో ఎప్పుడూ జరగని విధంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇదిలావుంటే మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 12 గంటలకు నిర్వహించిన స్వామి వారి కల్యాణమహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ప్రభుత్వం తరఫున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదపక్షాలన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామ దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సెకీ ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గం

- సీఎం చంద్రబాబు తీరుపై సిపిఎం మండిపాటు

విజయవాడ, మార్చి14(నినాదం న్యూస్): లక్షా పదివేల కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపే అవినీతికర సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ మరోసారి డిమాండ్ చేసింది. ఒప్పందాన్ని రద్దు చేయబోమని, కొనసాగిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు గతంలో వైసిపి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) ద్వారా అదానీ సంస్థల నుండి 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకున్నది. ఆనాటి ప్రభుత్వ పెద్దలకు 1750 కోట్ల రూపాయల ముడుపులిచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు అమెరికా కోర్టులలో సాక్షాధారాలతో విచారణ జరుగుతున్నది. అనేక ఆధారాలు బట్టబయలు అయ్యాయి. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కేంద్రం అండతో రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం చేసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం రద్దు చేయకపోగా కొనసాగించడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఆమోదించడమే అవుతుంది. గత కొద్ది నెలలుగా ఆలోచిస్తున్నామని, న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కిన ముఖ్యమంత్రి నేడు బహిరంగంగా ఒప్పందం కొనసాగిస్తామని ప్రకటించడం శోచనీయం. ఒప్పందం రద్దు చేస్తే పెనాల్టీలు కట్టవలసి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పటం వాస్తవ విరుద్ధం. ప్రపంచంలో శ్రీలంక, బంగ్లాదేశ్‌తో సహా అనేక దేశాలు అదానీ సంస్థలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం కూడా అనేక కాంట్రాక్టులను తిరగ దోడిరది. కానీ కేంద్రానికి, అదానీకి లొంగిపోయి ఈ ఒప్పందాన్ని కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ రంగానికి తీరని హాని కలిగిస్తుంది. ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజల్లో విశ్వాసం కల్పించాల్సింది పోయి కార్పొరేట్లకు విశ్వాసం కల్పించే చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం సిగ్గుచేటు. అదానీ ఒప్పందం విషయంలో కేంద్రంలోని బిజెపి గతంలో ప్రభుత్వంలో వున్న వైసిపి, నేడున్న టిడిపి, జనసేన కూటమి ఒకే దారిలో నడుస్తున్నాయి. అవినీతిని బయటికి తీస్తానన్న ముఖ్యమంత్రి గత ప్రభుత్వ అవినీతిని కాపాడటానికి పూనుకోవటం వారి ద్వంద వైఖరికి నిదర్శనం. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని గతంలో ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిల్ కూడా వేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాట మార్చి ఆదానీ, జగన్మోహన్ రెడ్డి అవినీతిని కాపాడుతున్నది. మరోవైపు నిన్న శాసన సభలో లోకేష్ జగన్ అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలి. రాష్ట్రానికి హానిచేసే అదానీ, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి. అవినీతి ఒప్పందాలపై విచారణ చేయాలని' సిపిఐ(యం) డిమాండ్ చేసింది.

తెలంగాణ ప్రజాప్రతినిధులను..

అవమానిస్తున్న టిటిడి

- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

తిరుమల, మార్చి14(నినాదం న్యూస్): తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

భీమవరం, మార్చి14(నినాదం న్యూస్): పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారు భోగెళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమారై నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేటలోని ఏడిదకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని.. దర్యాప్తు ప్రారంభించారు.

గల్ఫ్ ఏజెంట్ అనుమానాస్పద మృతి

- పోలీస్ దెబ్బలకే మృతి చెందాడని బంధువుల ఆరోపణ
- అనారోగ్యంతోనే సంపత్ మృతి
- సిపి సాయి చైతన్య వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్): నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పెద్దపల్లికి చెందిన గల్ఫ్ ఏజెంట్ సంపత్ మృతి అనుమానాస్పదంగా ఉండడంతో, పోలీసులు కొట్టిన దెబ్బలకే సంపత్ అనే యువకుడు మృతి చెందాడని బంధువులు ఆస్పత్రిలో ఆందోళనకు దిగారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు గల్ఫ్ దేశాలలో ఉద్యోగులు ఇప్పిస్తానని మోసం చేసిన ఫిర్యాదు పై పోలీసులు ఈనెల 12వ తేదీన అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారణ నిమిత్తం విచక్షణ రహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని బంధువుల ఆరోపించారు.. వెంటనే అతనిని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. యువకుడు జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న యువకుని బంధువులు ఆస్పత్రిలో ఆందోళనకు దిగారు. పోలీస్ దెబ్బలకే సంపత్ చనిపోయాడని ఆరోపిస్తూ ఆస్పత్రిలో నిరసన చేపట్టారు. బంధువుల ఆందోళనతో ఆస్పత్రిలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నిజామాబాద్ డిసిపి బస్వా రెడ్డి, ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని బంధువులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఆందోళన కారులను సముదాయించేందుకు పోలీసులు చేసిన ప్రయత్నం విఫలమయ్యాయి.

అనారోగ్యంతోనే సంపత్ మృతి

పోలీసు కస్టడీలో ఉన్న సంపత్ అనారోగ్యంతోనే మృతి చెందినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన 32 సంవత్సరాల సంపత్ పోలీస్ కస్టడీలో మృతి చెందినట్లు వస్తున్న ఆరోపణలు నిజం కావని పోలీసులు కొట్టడంతోనే చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టడంతో ఈ విషయమై సీపీ క్లారిటీ ఇచ్చారు. సంపత్ జగిత్యాలలో మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీ నిర్వహించేవాడని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతను థాయ్‌లాండ్, మయన్మార్, లావోస్‌లకు పంపించి అక్కడ బానిసలుగా మార్చేవాడని చెప్పారు. మోసపోయిన బాధితుల ఫిర్యాదు మేరకు నిజామాబాద్‌లో కేసు నమోదు అయిందని వివరించారు. దీంతో నిందితుడిని అరెస్ట్ చేయగా కోర్టు రిమాండ్ విధించిందన్నారు. తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు.సంపత్‌ను ఈ నెల 12న పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు సీపీ వివరించారు. నిందితుడు తాను నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. గురువారం విచారణ నిమిత్తం జగిత్యాలలోని కన్సల్టెన్సీకితీసుకెళ్లిమధ్యవర్తులసమక్షంలో నిందితుడి ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ అంతాపారదర్శకంగాచేపట్టామని తెలిపారు.

ఘనంగా హోలీ సంబరాలు

ఖమ్మం మార్చ్ 14(నినాదం న్యూస్): హోలీ పండుగను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో యువత రంగుల్లో మునిగి తేలారు. శుక్రవారం వయసుతో నిమిత్తం లేకుండా హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఆయా కుడిలలో యువత పాల్గొని రంగులను చలుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఏకుల పోతమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి తుమ్మల

దమ్మపేట, మార్చి 14(నినాదం న్యూస్): మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో శుక్రవారం నుండి జరుగుతున్న ఏకుల పోతమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రసాద్, కె వి సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, దొడ్డ భాస్కరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు

మల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్) : మల్లాపూర్ మండలం పాతదాంరాజ్ పల్లి గ్రామంలో స్నేహితులతో కలసి హోలీ వేడుకల్లో పాల్గొన్న మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆనందంలో మునిగి తేలారు. మండలంలో చిన్న పిల్లలు వీధుల్లో తిరుగుతూ తమ స్నేహితులకు రంగులు చల్లి హోలీ పండు గను ఆనందంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో రొండ్ల రాజారెడ్డి, కొమ్ముల రమేష్, గజ్జి రమేష్, ఎగ్యారపు నరేష్, బద్దం జగదీశ్,కాటిపెల్లి వినోద్, బద్దం చందు, శివ ,రంజిత్, రాజు, నిరంజన్, మనోజ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

భీమదేవరపల్లి మార్చ్ 14 (నినాదం న్యూస్) హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు 5వరోజు కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి దానిని అమల్లోకి తీసుకు వచ్చిన తర్వాతనే గ్రూప్ 1,2,3 ఉద్యోగాల భర్తి ప్రక్రియలు చేపట్టాలని డిమాండ్తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దీక్ష చేస్తున్నట్టు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి తెలిపారు. ఐదవ రోజు దీక్షలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి ఐలయ్య తాళ్లపల్లి రాజయ్య కుమారస్వామి విద్యాసాగర్ రామానుజన్ రాజు చిన్న రాజయ్య రవీందర్ జెస్సి అరవింద్ కర్ణాకర్ స్వామి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మంచుకొండ ఎత్తిపోతల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, మార్చి 14(నినాదం న్యూస్): రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు. రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు. ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత

ఆళ్లపల్లి మార్చి 14 నినాదం న్యూస్ :మండల పరిధిలోని శ్రీ బొమ్మల వంశీయుల ఇలవేల్పు పండుగ శ్రీ సమ్మక్క -సారలమ్మ జాతర సందర్భంగా మండల స్థాయి వాలీవాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులు ప్రథమ బహుమతి బోడాయికుంట 5016/-,ద్వితీయ బహుమతి చంద్రాపురం 3016/-,తృతీయ బహుమతి 1516/-బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు బహుమతులు అందజేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మా కోయజాతిలోని పుట్టు పూర్వోత్తరాలు తెలియ పరిచే పండుగలే వేల్పుల పండుగలు.కోయ జాతిలో గోత్రాలు మూడవ,నాల్గవ,ఐదవ,ఆరవ, ఏడోగట్లు గాను,ఇక వేల్పులు (దేవతలు)పగిడిద్ద రాజు,లక్ష్మి దేవత,రెక్కల రామక్కరణ సూరుడు,గడికామ రాజు,దండి మారమ్మ,యడమ రాజు,యిలా ప్రతీ ఇంటి పేరు వారికి వేల్పులుంటాయి.ఈ వేల్పుల పండుగ తెలంగాణ, ఆంధ్రా, ఒడిస్సా, ఛత్తిస్ ఘడ్ రాష్ట్రాలలోని కోయ వారు,సంవత్సరము,రెండు సంవత్సరాలకు,మూడు సంవత్సరాలకొక సారి జరుపు కుంటారు.ఈ వేల్పుల గుడ్డ,ఎఱ్ఱ ని గుడ్డ దీన్ని డాల్ గుడ్డ అంటారు.కోయ దో లీ లు కోయ చరిత్ర ను చెప్పు తారు.ఈ డాల్ గుడ్డ లో బొమ్మలరూపం లో కోయ వారి చరిత్ర ఉన్నదని,ఉపవాసముండి దీన్ని తయారు చేస్తారు అన్నారు.ఈ పండుగ ఆరంభానికి ముందే ఆ ఇంటి పేరు వారు వేల్పుల గద్దె ను శుభ్రపరిచి,పసుపు,కుంకుమ,నై వేద్యం(కోడి ని)ఇచ్చి పండుగ ఏ రోజు జరిగే ది,ముందు గా తమ ఇంటి పేరు వారెక్క డెక్కడున్నారో అచ్చటికి వార్తలు పంపిస్తా రు,పూజారులు,వడ్డె వీరి ఆధ్వర్యంలో ఈ పండుగలు నిర్వహిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో జోగ సారయ్య,చిన గౌరయ్య,లక్ష్మి నర్సు,కనకరాజు,ఈసం సమ్మయ్య, నారాయణ, వసంత రావు, శ్రీను, లక్ష్మయ్య, రామయ్య, పాయం, సత్య నారాయణ, మద్దెల పాపరావు,పాయం పాపా రావు,కొమరం బొర్రయ్య, గోగ్గల రమేష్, క్రీడాకారులు, గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు విశేషంగా హాజరై మొక్కలు చెల్లించుకున్నారు.

ప్రజలకు హోలీ శుభాకాంక్షలు : సభావాట్ సోమ్లా సక్రి బాయి

మహేశ్వరం, మార్చి 14 (నినాదం న్యూస్) : హోలీ పండుగ సందర్భముగా తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్న కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పార్టీ సీనియర్ నాయకురాలు సభావాట్ సోమ్లా సక్రి బాయి హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఘనంగా హోలీ పండుగ ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంగుల సందేశాలని, తెలుగు మాసాలలో చివరిదిదైన ఫాల్గుణ మాసంలో వచ్చే చివరి పండుగనే రంగు రంగుల ఈ పండుగను ప్రతి సంవత్సరాన్ని ఆనంద ఉత్సాహాలతో కలర్ ఫుల్ ఆమె అన్నారు. ప్రపంచ దేశాల్లో ఈ పండుగ సందర్భంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అన్నా మత బేధాలు లేకుండా చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు వీధిలోకి వచ్చి రంగుల మాయం గా ఉంటుందనీ పేర్కొన్నారు. ఫాల్గుణ శుద్ధ చతుర్థి రోజున కామ దహనం పౌర్ణమి పౌర్ణమి రోజు హోలీ గా పూజించుకొని ని కాముని పున్నమి పేర్లతో ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వంటి నగరాల్లో మన తెలుగు వారు హోలీ సంబరాలు అంబరాన్ని పట్టేలా జరుపుకుంటాయన్నారు. వసంత గమనంలో వస్తుందని రంగురంగుల నింపుతుంది జీవితంలో ఆనందం కలిగిస్తుందని మీకు మీ కుటుంబ సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

షాబాద్ మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు

చేవెళ్ల మార్చి14(నినాదం న్యూస్): షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు 24 గంటల్లోనే చేదించినా షాబాద్ పోలీసులు.రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఏర్పాటు చెసిన డిసిపి శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారంషాబాద్‌కు చెందిన బిక్షపతి అనే వ్యక్తి శ్రీ దుర్గా వైన్స్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడున్నారు. ఈ నెల 12న దొంగతనానికి పాల్పడేందుకు వచ్చిన నిందితుడు తుమ్మలపల్లి నరేందర్ (వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, పుడు గుర్తి గ్రామానికి చెందిన వ్యక్తి)ను గమనించిన బిక్షపతి అరవడంతో, నరేందర్ అతనిపై కర్రతో దాడి చేసి హత్య చేశాడున్నారు. అనంతరం వైన్ షాప్ గోడకు కన్నం వేసి, లిక్కర్‌తో పాటు □40,000 నగదు దొంగిలించాడున్నారు. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు 24 గంటల్లోనే నిందితుడిని షాబాద్ మండలం, సీతారాంపురం వద్ద అరెస్టు చేసి, అతని వద్ద నుంచి □29,000 నగదు, దొంగిలించిన లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నరేందర్ గతంలో బహదూర్పుర, అత్తాపూర్, షాబాద్ పోలీస్ స్టేషన్లలోనూ దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. గతంలో జైలుకు వెళ్లి, ఫిబ్రవరి 24న విడుదలైన అతను, మార్చి 3, 14న తిరిగి దొంగతనాలకు పాల్పడ్డాడు. నిందుతులని అరెస్టు చేసి రిమాండ్ తరలించమున్నారు. ఈ కేసును చేదించడంలో కీలకంగా వ్యవహరించిన సిబ్బంది ని అభినందించారు.

ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు జేడీఎస్ పార్టీ మద్దతు

జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి

జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్): ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 లతో పాటు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను ప్రభుత్వం నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్న 3వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి హాజరై సంపూర్ణ మద్దతును ప్రకటించారు.శుక్రవారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, మారేపల్లి శ్రీనివాస్, ఎం ఎస్ పి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తడకమళ్ళ శేఖర్, శనిగరపు భాస్కర్, మేకల మొగిలయ్య, మారముల కిరణ్, రొంటల రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

జాతీయ పసుపు బోర్డు కార్యదర్శికి సన్మానం

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్) : జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి ఐఏఎస్ అధికారిణి భవానిశ్రీ శుక్రవారం నిజామాబాద్ కు మొట్టమొదటి సారిగా అధికారిక పర్యటన కు వచ్చిన సందర్భంగా తెలంగాణా ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించింది. నిజామాబాద్ పసుపు రైతుల చిరకాల కోరిక ,రైతుల ఆకాంక్షకు అనుగుణంగా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, పసుపునకు కనీస మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సెక్రటరీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఈవియల్ నారాయణ, ఎస్.ప్రసాదరావు, లక్ష్మీనారాయణ లావు వీరయ్య, డి చక్రపాణి హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ (హైదరాబాద్) తదితరులు ఉన్నారు.

తల్లిని హతమార్చిన కూతురు అల్లుడు

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్) : తమ ఇంటి విషయాలలో జోక్యం చేసుకుంటు తమకు ఇబ్బందిగా మారిందని, అన్నింటికీ అడ్డుగా వస్తుందని భావించినా కూతురు భర్తతో కలిసి హతమార్చినట్లు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాసు తెలిపారు. శుక్ర వారం నార్త్ రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 300 క్వార్టర్స్ నాగారంకు చెందిన మృతురాలు విజయలక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా కూతురు సౌం దర్య ఇంట్లో నివసిస్తుంది. తల్లి తమ ఇంటి విషయాలలో అన్నిం టికీ అడ్డుగా వస్తుందని భావించినా కూతురు , అల్లుడు ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవాలని భావించి ఈ నెల 12న రాత్రి సమయంలో ఆమె ముఖంపై దిండుతో నొక్కి గొంతును చేతులతో పిసికి హత్యకు పాల్పడినట్లు తెలిపారు.స్థానికుల సమాచారంమేరకుఅను మానస్పదం గా కేసు నమోదు చేసుకున్న పోలీసులు సౌందర్య, రమేష్ లను విచా రించగా హత్యకు పాల్పడినట్లు తేలడంతో ఈ నెల 14న వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితు లను చకచక్యంగా పట్టుకున్న నార్త్ రూరల్ సీఐ బి.శ్రీనివాసుకి, టౌన్-5 ఎస్ఐ ఎం.గంగాధర్ లకు నిజామాబాద్ ఏసిపి అబినందనలు తెలిపారు.

మండలంలో పర్యటించిన రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 14(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో నాచారంలో జరుగుతున్న శ్రీ జగదాంబ సమేత జయ లింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ దిశలోనే మొద్దులగూడెం గ్రామంలో జరుగుతున్న ఏకులపోతమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ముష్టిబండ, ఆసన్నగూడెం గ్రామంలో జరుగుతున్న వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ యువజన నాయకులు రొయ్యలు కుమార్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థి

మల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్) : శ్రీ సత్య బాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో మల్లాపూర్ మండలం లోని కొత్త దాంరాజ్ పల్లి కేరళ హై స్కూల్ 10వ తరగతి చదువుతున్న రాచమడుగు సాత్విక ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జగిత్యాల జిల్లా విభాగం లో ప్రథమ బహుమతి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వీటిని సత్య సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు ర్యావెల్లి వెలమేశ్వర్ విద్యార్థినికి అందజేశారు. మారుమూల ప్రాంతంలో లో ఉన్నప్పటికీ విద్యార్థిని ప్రతిభ కనబరిచినందుకు గ్రామస్తులు, యువకులు ఆర్ సాత్విక ను అందుకు సహకరించిన కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ సి బి అనిల్ సింగ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయిబాబా సేవ సమితి అధ్యక్షులు రేవల్లి వెలమేశ్వర్ సింగ్, నరేంధర్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కరస్పాండెంట్ సిబి అనిల్ సింగ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

- మాల మహానాడు జిల్లా నాయకులు ఎర్పుల ఆనంద్

చేవెళ్ళ మార్చి 14(నినాదం న్యూస్): సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నోరు ఆదుపులో పెట్టుకోవాలని రంగారెడ్డి జిల్లా మాల మహానాడు నాయకుడు ఏర్పుల ఆనంద్ (అనోక్) హెచ్చరించారు. శుక్రవారం ఆయన నినాదంతో మాట్లాడుతూ స్పీకర్ దళితుడైనందుకు బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అహం కారపు మాటలు మానుకోవాలని, స్పీకర్ పై బెదిరింపులకుపాల్పడటం సరికాదన్నారు. రాష్ట్రంలో అత్యున్నతపదవుల్లో ఒకటైన స్పీకర్ పదవిని అవమానించడం ఎంతవరకు సమంజసం అన్నారు. స్పీకర్ ను అవమానిస్తే ఊరుకునేదిలేదని, క్షమాపణ చెప్పాలని, దళితనేతలపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

అంబరాన్నంటిన హోళీ సంబురాలు

మంగపేట, మార్చి 14 (నినాదం న్యూస్) :
రంగుల కేళి రంగేళి హోళీ పండుగను శుక్రవారం మంగపేట మండల వ్యాప్తంగా ఆనందోత్స వాల నడుమ ఘనంగా జరుపుకు న్నారు. హోళీ పండుగ సంద ర్భంగా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కొంతమంది యువకులు టీంగా ఏర్పడి రంగులు చల్లుకుంటూ రోడ్లపై తిరుగుతూ వచ్చే పోయే వారిపై రంగుల చల్లి హోళీ పండుగ సందడి చేశారు.రంగుల పండుగ హోళీ పండుగను శుక్రవారం మంగపేట మండలంలోని ఆయా గ్రామాలలో జర్నలిస్టులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. హోళీ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల వ్యాప్తంగా జరిగిన హోళీ వేడుకలలో జర్నలిస్టులు ధర్మపురి శ్రీనివాస్, కల్లెబోయిన శ్రీనివాస్, ఎర్రం స్వామి యాదవ్, మేడా ఆదినారాయణ, మఠం రమేష్ , అక్కినపల్లి వెంకటేశ్వర్లు, వడ్లకొండ శ్రీనివాస్, కురిమిళ్ళ శ్యాం, ఎం.డి.ఇషాక్, ఇప్పలపెల్లి రమేష్, నిమ్మగడ్డ శ్రీనివాస్, నల్లూరి మాధవ్, వడ్లకొండ వీరయ్య, అక్కపెళ్ళి నరేష్, పల్లపు రమేష్, కోడం నరేష్, గాజుల పవన్, కటుకూరి సాంబశివరావు, చెట్టుపల్లి స్నేహకుమార్, జానపట్ల జయరాజ్, మైప శంకర్, ఉగ్గమల్ల గణేష్, బోడ ప్రవీణ్, అజారుద్దీన్, సంతోష్, సామల సాంబశివరావు (అపోలో మెడికల్), వెలిగేటి వెంకటేశ్వర్లు, శ్రావణ్, చిట్యాల రాజశేఖర్, నూతివెంకటేశ్వర్లు, అచ్చె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, మార్చి 14(నినాదం):
నర్సంపేట పట్టణంలోని సత్యం ఫంక్షన్ హాల్ లో నర్సంపేట పట్టణానికి చెందిన పోశాల రవికుమార్ –జ్యోతి దంపతుల కుమార్తె సుప్రియ– వివేక్ ల వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహ మహో త్సవానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న,గౌడ సంఘం జిల్లా నాయకులు తాళ్లపెల్లి చంద్రమౌళి, గండు లక్ష్మయ్య గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

డోర్నకల్ /మరిపెడ మార్చ్ 14(నినాదం న్యూస్):
మరిపెడ ఆర్యవైశ్య వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రంగుల కేలి హోలీ పండుగను వాసవి క్లబ్ భవన ఆవరణంలో రకరకాల రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాం క్షలు ఒకరినొకరు ఆప్యాయంగా తెలుపుతూ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు...ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయంగా మారి ఆనందోత్సవాల నడుమ హోలీ పండుగను జరుపుకోవాలన్నారు...వాసవి క్లబ్ మహిళా మణులు కుటుంబ సభ్యులతో కలిసి డిజె పాటలతో డ్యాన్సులు చేస్తూ ఆనందంగా హోలీ పండుగను జరుపుకున్నారు..ఎప్పటికీ వ్యాపారాలతో బిజీగా గడిపే జీవితం హోలీ పండుగ రోజున ఒకే చోట కలుసుకొని పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు...ఈ హోలీ పండుగ వేడుకలో ఉప్పల నాగేశ్వరరావు, వంగవీటి భరత్,కాటేపల్లి సత్యనారాయణ రాజు,వంగవీటి కిరణ్,వంగవీటి కిషన్,ఉప్పల శ్రీను, ఉప్పల సతీష్,తల్లాడ చంద్రమోహన్, కిషోర్,దారం నాగేశ్వరరావు,శ్రీ శ్రీరామ్ శ్రీను దంపతులు,వాసవి వనిత క్లబ్ మహిళా మణులు పాల్గొన్నారు.

కోదాడలో ఘనంగా హోలీ సంబరాలు

కోదాడ,మార్చి 14 (నినాదం న్యూస్):
కోదాడలో హోలీ సంబరాలు కలర్ ఫుల్ గా జరుపుకున్నారు. శు క్రవారం కోదాడలో సంబరాలు అంబరానంటాయి. ఉరకలేసే ఉత్సాహంతో యువత విద్యార్థులు రంగులతో వీధుల్లోకి వచ్చి పరస్ప రం చల్లుకున్నారు. ఆటపాటలలో మునిగి తేలారు. పెద్ద ఎత్తున హోలీ ఆడారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పండుగ నిర్వహించుకున్నారు. పట్టణంలోని 30 వ వార్డులో జరిగిన హోలీ సంబరాలలో సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ యువతతో, ప్రజలతో కలిసి హోలీ వేడుకలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, జర్నలిస్టులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా

-ట్రాక్టర్లను పట్టుకొని డ్రైవర్లపై కేసు నమోదు

వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)
ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్లను పట్టుకున్న సంఘటన గోపాల్ పేట లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రం శివారు చెన్నూరు వాగు దగ్గర ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా శుక్రవారం తెల్లవారుజామున కొమ్ము పుల్లయ్య అనే వ్యక్తి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నాడు. పోలీసులకు అందిన సమాచారం మేరకు వాగు దగ్గరికి వెళ్లి చూడగా మూడు ట్రాక్టర్లు, ఒక జెసిబి సహాయంతో ఇసుకను చుట్టుపక్క గ్రామాలకు తరలిస్తున్నారు. గమనించిన పోలీసులు మూడు ట్రాక్టర్లు, జెసిబి ని పట్టుకొని పంచనామా నిర్వహించారు. కొమ్ము పుల్లయ్య కు చెందిన డ్రైవర్లు శివ, గణేష్, కొమ్ము జనార్దన్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

తోటి అధ్యాపక మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సూర్యాపేట ప్రతినిధి మార్చి 14 (నినాదం న్యూస్):
తమతో పాటు వివిధ కళా శాలలో బోధించి ఇటీవల మృతి చెందిన తోటి అధ్యా పక మిత్రుడు కుటుంబా నికి బాసరగా నిలిచారు తోటి అధ్యా పకులు. సూర్యా పేట మండలం మోతే గ్రామానికి చెందిన గురజాల మల్సూర్ అనారోగ్య కారణాలతో గత నెల 7వ తేదీన మృతి చెందడంతో సూర్యాపేట పట్టణంలోని వివిధ పాఠశాల, కళాశాలలకు చెందిన అధ్యాపకులు శుక్రవారం మృతుని కుటుంబానికి 30,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు ఆర్థిక సాయం అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తండ రమేష్ గంజి కుంట్ల గోపీనాథ్ పగిడోజు వెంకటరమణ, లింగన్న ,కంచి వెంకన్న, రమేష్, దోసపాటి విజయ్, విజయకర్ ,శ్రీనివాస్ మల్లేష్ యాదవ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల గెస్ట్ హౌస్‌లు

- పట్టించుకోని ఫారెస్ట్ జిల్లా ఉన్నతాధికారులు
- ప్రజాధనం దుర్వినియోగం
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)
వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలోని బుద్ధారం, గోపాల్ పేట లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల గెస్ట్ హౌస్ లు నిరుపయోగంగా మారాయి. గతంలో బుద్ధారం, గోపాల్ పేటలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నివాసం ఉండేందుకు గెస్ట్ హౌస్ లను నిర్మించారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గెస్ట్ హౌస్ లో నివాసం ఉండకుండా పట్టణ కేంద్రాల్లో నివాసం ఉండడంతో అవి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు బుద్ధారం, గోపాల్ పేటలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల కోసం గెస్ట్ హౌస్ లు నిర్మించారని తెలిసిన పట్టి పట్టనట్లు వ్యవహరించడంతో ప్రజాధనం దుర్వినియోగమే కాకుండా ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. బుద్ధారం, గోపాల్ పేట సెక్షన్లలో పనిచేసే సెక్షన్ ఆఫీసర్లు గెస్ట్ హౌస్ లో నివాసముంటూ ఫారెస్ట్ సంపదను కాపాడాలని, అందుబాటులో ఉంటే ఇది సాధ్యమవుతుందనే ఉద్దేశంతో గెస్ట్ హౌస్ ల నిర్మాణం చేపట్టారు. కానీ అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో గెస్ట్ హౌస్ లు నిరుపయోగంగా మారాయి. జిల్లా ఫారెస్ట్ ఉన్నత స్థాయి అధికారులు గెస్ట్ హౌస్ లను పరిశీలించి ఉపయోగంలోకి తేవాలన్న ఆలోచన లేకపోవడంతో లక్ష్యం నెరవేరలేదని విమర్శలు వస్తున్నాయి. బుద్ధారం, గోపాల్ పేట ఫారెస్ట్ సెక్షన్లు ఖిల్లా ఘణపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోకి వస్తాయి. ఈ గెస్ట్ హౌస్ లను పరిశీలించి ఉపయోగం లోకి తేవలసిన ఘణపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గోపాల్ పేట, బుద్ధారం గ్రామాల్లో ఉన్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల గెస్ట్ హౌస్ ల గురించి ఘణపురం ఫారెస్ట్ రేంజ్ అధికారిని సమాచారం అడిగితే మా రేంజ్ పరిధిలో ఎటువంటి గెస్ట్ హౌస్ లు లేవని సమాధానమిచ్చారు. ఇదే విషయంపై జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఇప్పటికైనా ఫారెస్ట్ జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి గోపాల్ పేట, బుద్ధారం గ్రామాల్లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల గెస్ట్ హౌస్ లు ఉన్నాయా..? లేవా..? అనేది చెప్పాలని, ఒకవేళ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల గెస్ట్ హౌస్ లు ఉంటే వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఘనంగా తిరుకళ్యాణ మహోత్సవం

వెంకటాపురం (నూగూరు), మార్చి 14,నినాదం న్యూస్: మడల కేంద్రంలో వేంచేసిఉన్నా శ్రీవెంకటేశ్వరస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం క్రోది నామ సంవత్సరం శుక్రవారం దేవాదాయ శాఖ. ఆధ్వర్యంలో 'పగలు 12 గంలకు అర్చకుల మంత్రోత్సరలనడుమ మంగళ వాయిద్యాలభక్తజన జయజయ ధ్వానాల నడుమ తిరుకళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణమహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పక్క రాష్ట్రమైన చత్తీస్ఘడ్, ఉమ్మడి వరంగల్ జిల్లానుండి తరలివచ్చారు.దీనితో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సూదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలుగ కుండా దేవదాయశాఖ చలువ పందిల్లు, తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుతీపాలను ఏర్పాటుచేసారు. పేద్ద ఎత్తున తరలి వచ్చిన భక్త జనంతో వెంకటాపురం , మండల కేంద్రంలో సందడి నెలకొంది. జాతరకు వచ్చే భక్తులకు భగవాన్ సత్య సాయిభజన మండలి ఆధ్వర్యంలో త్రాగు నీటి సౌకర్యం కల్పించారు.అలాగే బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంచి నీటి పంపిణితో పాటు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమం ప్రారంభించడానికి ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, రేగా కాంతారావు హాజరైయ్యారు

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకనే పండుగలు

- ఐక్యత..స్నేహానికి ప్రతిరూపమే హోలీ పండుగ
- కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, (నినాదం న్యూస్):
మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగానే పండుగలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యులు, ఎస్పీ కిరణ్ ఖరే, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ అనేది రంగుల పండుగ అని, విభేదాలను తొలగించి స్నేహం, ఐక్యతను పెంపొందించే ప్రత్యేకమైన పర్వదినమని పేర్కొన్నారు. సమాజంలో అందరూ సఖ్యతగా, సోదరభావంతో కలిసిమెలిసి ఉండేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ వేడుకలో కలెక్టర్ సతీమణి, క్యాంపు సిబ్బంది పాల్గొని హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. కలెక్టర్, ఎస్పీ కలిసి రంగులు చల్లుకుని, సంతోషాన్ని పంచుకున్నారు.

వనపర్తిలో దాశరథి శత జయంతి ఉత్సవ సమావేశం

వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)
సాహితీ కళా వేదిక, తెలంగాణ వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి,తెలంగాణ ఉద్యమకారుడు దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవ సన్నాహక సమావేశాన్ని శు క్రవారం వనపర్తిలో నిర్వహించారు. ఈ నెల 29న సాయంత్రం 4గంటలకు"దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలు" వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో ప్రధాన వక్తగా కవి, గాయకుడు, శాసనమండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్, సహావక్తగా సుప్రసిద్ధ సాహితీవేత్త డా.కోయి కోటేశ్వర రావు ఇతర సాహితీవేత్తలు హాజరవుతారని తెలిపారు.కవిగా,తొలితరం తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడిగా దాశరథి కృష్ణమాచార్య సాహిత్యం, జీవన ప్రస్థానం గురించి నేటితరానికి వివరించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు సాహితీ వేత్తలను సన్మానించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పలుస శంకర్ గౌడ్, కందూరు నారాయణ రెడ్డి, నాగవరం బాల్ రాం, కె.వీరయ్య, సత్తార్, చిన్నమ్మ థామస్, బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, తూర్పింటి నరేష్ కుమార్, నందిమళ్ళ రాములు, గంధం రాజు, ఆవుల రమేష్, శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

16న గోపాల్ పేటలో ఉచిత మెగా వైద్య శిబిరం

వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్) :
ప్రముఖ వైద్యుడు డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి జ్ఞాపకార్థం గోపాల్ పేట మండల కేంద్రంలో ఈ నెల 16న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నేషనల్ హెడ్, ఏఐపిసి మెడికల్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి తెలిపారు. జిల్లెల మాధవరెడ్డి వైద్య వృత్తిలో చేసిన సేవలకు గుర్తింపుగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపిసి వైద్య విభాగం) ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోపాల్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరాన్ని వనపర్తి నియోజకవర్గం ప్రజలు, గోపాల్ పేట మండల పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా శిబిరానికి వివిధ వైద్య విభాగాలకు చెందిన దాదాపు 50 మంది ప్రముఖ వైద్యులు హాజరవుతారని తెలిపారు. ఈ ఉచిత వైద్యం మెగా శిబిరంలో 14 వైద్య విభాగాలకు చెందిన చెవు, ముక్కు, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్, చర్మ, గుండె, కంటి వైద్య పరీక్షలకు, జనరల్ ఫిజీషియన్,జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్,కీళ్ల నొప్పులు, ఓబీజీ, గైనకాలజీ రోగాలకు చికిత్స చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ ఉచిత మెగా శిబిరాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

దండు మల్కాపురంలో ఘనంగా హోలి వేడుకలు

చౌటుప్పల్,మార్చి14(నినాదం న్యూస్):
మండలంలో శుక్రవారం హోలి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దండు మల్కాపురం గ్రామంలో యువత పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని ఒకరినొకరికి రంగులు చల్లి హోలి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలలో మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుక్క రవిందర్ ,మాజీ రామలింగెశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కలగోని శ్రీదర్‌గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుర్ర శివ కుమార్ గౌడ్, ఈడ్లుల మహేందర్,యాదవ్ పల్లకాడు దర్శన్ గౌడ్,కంచర్ల మదుసుదన్ రెడ్డి,దౌడి లింగస్వామి, గుండ్ల లింగస్వామి, పక్కిరు వంశీదర్ రెడ్డి చిట్టంపల్లి మహేందర్, నెళ్ళికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్టాల్ సందర్శించిన బార్ అసోసియేషన్

జయశంకర్ భూపాలపల్లి, (నినాదం న్యూస్):
కొడవటంచ దేవస్థానంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, స్పెషల్ పి పి నిమ్మల విష్ణువర్ధన్ రావు, సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనంద రావు, తోట పరమేశ్వర్, శ్రవణ్ రావు, రేగుల రాకేష్, భూక్య రమేష్ నాయక్, రవికుమార్, వెంకటస్వామి లు సందర్శించి జిల్లా న్యాయ సేవాధికారసంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎల్‌వీలు మంగళపెల్లి శ్రీనివాస్, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి హోలీ శుభాకాంక్షలు

జయశంకర్ భూపాలపల్లి, (నినాదం న్యూస్):
హోలీ పర్వదినం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబును కలిసిన అడ్వొకేట్స్ బార్ అసోసి యేషన్ నాయకులు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, ప్రజలందరు సుఖసంతోషాలతో సోదర భావంతో జీవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. అనంతరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ . రామచంద్ర రావును కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్ , కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయవాదులు ఆనందరావు, అశోక్ రెడ్డి, రావుల రమేష్ పాల్గొన్నారు.

క్షతగాత్రులను హాస్పిటల్‌కు పంపిన చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్)
హైదరాబాదు నుండి వనపర్తికి వస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి జాతీయ రహదారిపై వస్తుండగా మూసాపేట దగ్గర కారు బైక్ ను ఢీ కొట్టిన ప్రమాదాన్ని చూశారు. చెల్లించిపోయి ఆయన మానవతా దృక్పథంతో వెంటనే క్షతగాత్రులను పరామర్శించి తన ఫోన్ ద్వారా అంబులెన్స్ కు సమాచారం తెలిపి మహబూబ్ నగర్ ఆసుపత్రికి పంపించారు. ప్రమాదంలో గాయపడిన వారు స్నేహ చికెన్ కంపెనీలో పనిచేసే నాగరాజు, వాసుగా గుర్తిం చారు. ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా పక్కల వారికి ఎలాంటి ప్రమాదం జరిగిన పట్టించుకోకుండా వెళ్తున్న ఈ రోజుల్లో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మూసాపేట మండలంలోని జాతీయ రహదారిపై ప్రమాదం జరిగిన దగ్గర వెంటనే తన సొంత వాహనాన్ని నిలిపి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులు, ప్రజలు ఈ సందర్భంగా చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

చౌటుప్పల్, మార్చి 14(నినాదం న్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. చెంచల అశోక్ (48) గత 8 సంవ త్సరాలుగా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండ లం మజిద్‌పూర్ గ్రామంలో తన కుటుంబంతో నివసిస్తు దండు మల్కాపురంలోని పారిశ్రామిక పార్కులో మేస్త్రిగా పని చేస్తు న్నాడు. గురువారం సాయంత్రం మల్కాపురంలోని పారిశ్రా మిక పార్కులో పని ముగించుకుని బైక్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా, బైక్‌పై నియంత్రణ కోల్పోయి గేట్ గోడను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయాలవ్వడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజా మున మృతిచెందాడు.

సీఎం రేవంత్ రెడ్డిపై చర్య తీసుకోవాలి

- పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు

కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్):

హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్ల పాటు శాంతియుత ఉద్యమాలు చేసి, రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు ప్రజలతో ఎన్నుకోబడి బంగారు రాష్ట్ర సాధనకై ఎనలేని కృషి చేసిన

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై వారి చావు కోరుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలు, కెసిఆర్ అభిమానుల ఆత్మాభిమానాన్ని కించపరిచేలా రెచ్చగొడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలు సంయమనాన్ని కోల్పోవద్దని, కాలమే వారికి సరైన బుద్ధి చెబుతుందన్నారు. కెసిఆర్ తో, తెలంగాణ సమాజంతో పెట్టుకున్న వారు ఎంతోమంది కాలగర్భంలో కలిసిపోయారని గుర్తు చేశారు.తమ స్వార్థ చిల్లర రాజకీయాల కోసం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తమ స్వార్థం కోసం ఎదుటి ఎదుటివారి నాశనాన్ని కోరుకునే నైజాన్ని, ముఖ్యమంత్రి మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఎదుటివారి వినాశనాన్ని కోరుకోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను, కెసిఆర్ అభిమానులను, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలను తీవ్ర మన వేదనకు గురిచేసాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రేవంత్‌రెడ్డి లాంటి వ్యక్తిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని వివరించారు.

ఎమ్మెల్యే సస్పెన్షన్‌కు నిరసనగా..

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

జవహర్‌నగర్, మార్చి 14 (నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో డైవర్ట్ రాజకీయాలు చేస్తుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మాజీ మేయర్ మేకల కావ్య ఆరోపించారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రగల్ పాలు పలికి అవి అమలు పరచకుండా డైవర్టు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్‌తోనే ప్రగతి సాధ్యమని ఆ ప్రగతిని మన కేసీఆర్ చేసి చూపించారని, తెలంగాణ అభివృద్ధి పదంలోకి పయనించిందంటే దానికి కారకులు కేసీఆర్‌యేనని తెలిపారు. గురువారం అసెంబ్లీలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాడుతూ తన వాగ్దాటిని అసెంబ్లీలో వినిపిస్తుంటే అది రుచించని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నుండి సస్పెండ్

చేయడానికి నిరసిస్తూ ఈరోజు జవహర్ నగర్ లో భారీ ఎత్తున నిరసన ర్యాలీలు చేపట్టామని ఇకనైనా ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరచి ప్రజలకు తగిన న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవీన్, పిన్నోజు సుధాకర్ చారి, మహమ్మద్ పాషా, సిద్దులు యాదవ్, మాజీ కార్పొరేటర్ మేక లలిత యాదవ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం..సిగ్గు, సిగ్గు

కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్): బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుం దన్నారు.ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప, ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సుద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అల్వాల్, మార్చి 14 (నినాదం న్యూస్): ఓల్డ్ నెరెడ్మెట్ లో పేదింటి కుటుంబానికి చేదిన అఖిల తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించడంతో, ఆర్థిక ఇబ్బందులు కలవడంతో,ఆ విషయం కార్యకర్తలు తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ జగదీష్ నో సంప్రదించడంతో పెళ్లి విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ చేతుల మీదుగా 7000 రూపాయలు 100 కిలోల బియ్యం బస్తాలు నూనె ఇతర సామాన్లు అఖిల అమ్మమ్మ గారైన అండాలమ్మకు కాలనీ మహిళలతో కలిసి ఆర్థిక సాయం అందజేశారు, మల్కాజ్గిరి ప్రజల అండగా నేనుంటానని ఎవరు కూడా నిరాశ పడకూడదని ధైర్యం చెప్పడంతో కాలనీవాసులు చాలా సంతోషం అయ్యారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్యాంసుందర్, దాచపోయిన సాయినాథ్, జయరాం,నవీన్ గౌడ్,

బాబా, భవాని, విజయలక్ష్మి, టింకు గౌడ్, శ్రీనాథ్, పద్మ, కల్పన, సరూప, జై శ్రీ, చోటు, సిద్దు, విశాల్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ సంబురాలు

కొడంగల్, మార్చి 14 (నినాదం న్యూస్): శుక్రవారం రోజు హోలీ పండుగ వేడుకలు నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.పిల్లలు-పెద్దలు, మిత్రులు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఊహల్లో తేలిపోయారు. వయస్సు ను మరిచిపోయి రంగుల్లో మునిగిపోయారు. ఒకరిని మించి మరొకరు రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ సంబురపడిపోయారు.ఈఉత్సవాలు మరికొన్ని రోజులు సాగితే బాగుండు అన్నచందంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు.హోలీ పండుగ వేళ ఎవరికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా హోలీ సంబురాలు జరుపుకున్నారు.

హోలీ వేడుకల్లో ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి14(నినాదం న్యూస్): మల్కాజిగిరి నియోజక వర్గం అల్వాల్ హై టెన్షన్ లైన్ లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు సమున్నతంగా నిలబెడుతున్నవి ఈ పండుగలు అని హోలీ పండుగ ఘనంగా నిర్వహిస్తున్న పండుగ జరుపుకుంటున్న తెలంగాణ ప్రజలకు, దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు

మహేశ్వరం, మార్చి 14 (నినాదం న్యూస్): కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబురాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా యువకులు చిన్నారులు మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.యువకులు ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ విధులల్లో గ్రామాల్లో తిరిగారు,ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎండ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటిస్తూ గొడుగులు ధరించి స్వీయ నియంత్రణతో ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు యువకులు అభిమానులు పెద్దలు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హోలీ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేంద్ర నగర్ రాధాకృష్ణ దేవాలయంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మార్వాడి సోదరులు అందరూ కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, నారాయణ, ప్రభాస్ కుమార్, డాలి రాజు, చిన్న మురళి, ఈశ్వర్, రంగా, దాసు, శంభు, వెంకట్, గోవింద్, బబ్బులు తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో హోలీ వేడుకలు

జవహర్‌నగర్, మార్చి14 (నినాదం న్యూస్): జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. హోలీ పండుగ సందర్భంగా జవహర్ నగర్ ప్రజలంతా రంగులు బుక్కా గులాలతో మునిగి తేలారు. హోలీ సంబరాల్లో జవహర్ నగర్ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు గండి అరుణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఇది కేవలం రంగుల పండుగ మాత్రమే కాకుండా అనేక పురాణ గాథలతో ముడిపడి ఉందని హోలీ పండుగ శివుడి కామోదహనము హోళికా దహనము రాధాకృష్ణుల రంగుల ఆటలు వంటి విశేషాలతో ప్రసిద్ధి చెందిందని ఈ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం హోలీ రంగులు పూసుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ అత్యంత వైభవంగా పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ యువజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మహేందర్, సలహాదారులు మోతే లింగం, ప్రవీణ్, నవీన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై గళం విప్పుతారనే సస్పెండ్ చేశారు

- జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య

జవహర్‌నగర్, మార్చి 14(నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై అసెంబ్లీలో గళం విప్పుతారనే భయంతోనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అమానుషంగా సస్పెండ్ చేయడం దుర్మార్గమని మాజీ మేయర్ మేకల కావ్య విమర్శించారు. అసెంబ్లిలో జగదీశ్‌రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రధాన చౌరస్తాలో శుక్రవారం ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మేకల కావ్య మాట్లాడుతూ తెలంగాణలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, పంటలు ఎండుతున్నాయని, రైతుబంధు లేదని, రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని, భూగర్భ జలాలు ఎండిపోయి గ్రామాల్లో నీటి ఎద్దడి ఘోరంగా ఉందని, ఆరు గ్యారంటీలు అడ్డగోలు హామీలుగానే మిగిలాయని దుయ్యబట్టారు. జగదీశెడ్డి అసెంబ్లీలో అన్పార్లమెంటరీ పదాలు మాట్లాడలేదని, కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కక్షకట్టి చేసిందని, బీఆర్ఎస్ గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ పై ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. అనంతరం జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రధాన చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్, నాయకులు సుధాకరాచారి, బండకింది ప్రసాద్ గౌడ్, అహ్మద్ పాషా, కృష్ణయాదవ్, సాధిక్, బాలస్వామి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

మాతృదేవోభవ అనాథాశ్రమంలో హోలీ సంబరాలు

మహేశ్వరం, మార్చి 14 (నినాదం న్యూస్): మాతృదేవోభవ అనాథాశ్రమంలోని 150 మంది అభాగ్యుల మధ్యన ఆశ్రమం ఫౌండర్ గట్టు గిరి కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎంతో ఉల్లాసంగా,ఉత్సాహంగా హోళీ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు, డాన్సుల మధ్యన హోళీ పండుగను జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ మానసిక వికలాంగులకు మానసిక ఉత్తేజానికి ప్రతిసంవత్సరం కూడ ప్రతి పండుగ వారి మధ్యన జరుపుకొని వారికి మేము ఉన్నామని భరోసనిస్తూ వారి మొహాలల్లో ఆనందం చూడటం ఎంతో సంతోషాన్నిస్తుందాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, ఆశ్రమవాసులు పాల్గొన్నారు.

చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆడేది హోళీ

మహేశ్వరం, మార్చి 14 (నినాదం న్యూస్): చిన్న పెద్ద తేడా లేకుండా ఆడేది హోలీ పండుగ అని రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం బీ అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సభావట్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. రంగుల పండుగ హోలీ మైసిగండి గ్రామపంచాయతీ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసు వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం అనాదిగా వస్తున్నన్నారు. రంగులో తల్లి మిత్రులకు గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ప్రజలు కార్యకర్తలు పెద్దలు యువత పాల్గొన్నారు.

ఘనంగా కరణ్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్, మార్చి 14 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోగికర్ కరణ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించి కరను హనుమంత రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురువ రెడ్డి, సత్తి రెడ్డి, నాగి రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, యూసిఫ్, నాగేంద్ర,హరి, శ్యామ్, వెంకట్ పాల్గొన్నారు.

జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్‌పై..

భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

- ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన
- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి14(నినాదం న్యూస్): తెలంగాణ బడ్జెట్ సమావేశాల సెషన్ నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. దానిలో భాగంగా ఈసిఐఎల్ ఎక్స్ రోడ్డు వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ధర్నా నిర్వహించారు. పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీశ్‌రెడ్డిని ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జైన్ శేఖర్, మహిపాల్ రెడ్డి నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, బద్రుద్దిన్, బాబు యాదవ్ , మనెమ్మ,భాస్కర్, బాల కృష్ణ, నర్సింగ్ రావు, పిట్టల నరేష్ , మధు సుదన్ రెడ్డి, మోహన్ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా హోలీ సంబరాలు

అల్వాల్, మార్చి 14 (నినాదం న్యూస్): వాడవాడలా హోలీ సంబరాలు పెద్దలు చిన్నలు అనే తేడా లేకుండా ఘనంగా నిర్వహించుకున్నారు.పంచశీల కాలనీలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు డీజే పాటలతో సహజసిద్ధమైన రంగులతో రెయిన్ డ్యాన్సులతో ప్రేక్షకులను అలరించారు. చిన్న పెద్ద లేకుండా అందరూ ఆటపాటలతో హోరెత్తించారు. హోలీ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మహిళల తో కలసి డ్యాన్స్ లో పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం సభ్యుడు ఈటెల రాజేందర్ కూడా పంచశీల కాలనీలో జరిగిన హోలీ సంబరాలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. విభిన్న సంస్కృతులు కలిగిన వారందరూ సాంప్రదాయాన్ని జోడిస్తూ హోలీ వేడుకలను అనుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ అగర్వాల్ , భరత్ రెడ్డి ,రవి, బసవరాజ్, విజయవర్ధన్ రెడ్డి చారి , శ్రీకాంత్ నరేష్ మిట్టల్, కరిందర్ సింగ్, సింగ్ మా నాయకులు మాణిక్య రెడ్డి, మహిపాల్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి మరియు కాలనీ వారు పాల్గొన్నారు.

ఘనంగా కామ దహనం

అల్వాల్, మార్చి 14 (నినాదం న్యూస్): టెంపుల్ అల్వాల్ కాలనీ ఆల్వాల్‌లో రాత్రి పౌర్ణమి సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పరంకుశ మాధవ్ ఆధ్వర్యంలో కామ దహనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమాచార్యులు పూజ నిర్వహించి కామ దహనం గావించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, నాగరాజ్, రామ్ సింగ్, శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య..

శేరిలింగంపల్లి, మార్చి 14 (నినాదం న్యూస్): అనారోగ్య కారణంగా ఒక వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. 20 ఏళ్లుగా మియాపూర్ దీప్తి శ్రీనగర్ కాలనీలో ఉంటూ విజయ స్వగృహ ఫుడ్స్ నిర్వహిస్తున్న నిజామాబాద్ కి చెందిన రాఘవేంద్రరావు (60) ఈరోజు ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మనవడి పుట్టినరోజు కావడంతో ఇంట్లోని కుటుంబ సభ్యులు షాపింగ్ కి వెళ్ళిరు ఈ సమయంలో ఈ ఘటనకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాఘవేంద్రరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కి తరలించారు.

హోలీ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి
- జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఘనంగా హోలీ వేడుకలు

జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్) : శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతినిత్యం ఎంతో బిజీగా ఉండే పోలీస్ లు హోలీ పండుగను పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా ఉదయం నుంచే పోలీస్ స్టేషన్కు పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ రంగులు చల్లుకున్నారు. అనంతరం సీఐ వరగంటి రవి తమ సిబ్బందితో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఈ హోలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలని ప్రజలందరూ కూడా రాబోయే రోజుల్లో వారి జీవితాలు వెలుగుమయం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పండగ ఏదైనా ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకుంటే బాగుంటుందని ఈ హోలీ పండుగను పట్టణ మండల ప్రజలు శాంతిభద్రతలను కాపాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. హోలీ వేడుకల్లో ఎలాంటి అపశృతి జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని బ్లూ కోర్ట్ సిబ్బంది ఎప్పటికప్పుడు పహార కాస్తు ప్రజలను అప్రమత్తం చేశారని పట్టణ ప్రజలు కూడా సహకరించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయానికి చేరుకొని డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్సైలు ఎసిపి శ్రీనివాస్ జి కి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ కోరే కిషోర్ హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, వీణవంక ఎస్సై తోట తిరుపతి ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్ తో పాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ పల్లెపు రవి మోతే స్వామి తోపాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

హోలీ పండుగ సంతోషంగా జరుపుకోవాలి

- అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, మర్చి 14(నినాదం న్యూస్) : హోలీ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వూటుకూరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తన అనుచరులతో కలిసి నరేందర్ రెడ్డి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు . యువకులతో కలసి రంగులు చల్లుకుంటూ పాటలకు స్టెప్పులు వేశారు. ప్రతి ఒక్కరు హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జీవితం రంగుల మయమయ్యే దారిని ఎంచుకోవాలని అన్నారు. రంగుల కాంతులతో నింపి, ఆనందం, సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధిని తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యార్థి మృతి

జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) : హోలీ పండుగ పూట జమ్మి కుంట మండల కేంద్రంలో విషాదం నెల కొంది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ విద్యార్థి అనుదీప్ అనే మైనర్ బాలుడు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వాహనం అదుపు తప్పడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మ్యాదరి అనుదీప్(15) అనే విద్యార్థి హోలీ ఆడుకోవడానికి, ఇల్లందకుంట చిన్న కోమటిపల్లి గ్రామంలో ఉన్న స్నేహితులతో కలిసి హోలీ ఆడుకుని తిరిగి అక్కడి నుండి ఇల్లందకుంటకు వస్తుండగా మార్గమధ్యంలో వాహనము అదుపుతప్పడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తండ్రి భూమయ్య ఉదయాన్నే విధులకు వెళుతూ ఇంటి వద్దనే ఉండి కుటుంబ సభ్యులతో కలిసి ఓ శుభకార్యానికి వెళ్ళమని తెలిపినప్పటికీ వినకుండా వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తన స్నేహితుడి వద్ద నుండి ద్విచక్ర వాహనం తీసుకొని ఇల్లంతకుంటకు వచ్చి అక్కడి నుండి చిన్నకోమటి పల్లి కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి పెద్ద బండరాయికి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు మైనర్ కావడమే కాకుండా వాహనము అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదము జరిగిందని విద్యార్థులు అతిగా స్పీడు గా నడపడంతో వాహనం అదుపుతప్పి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కాగా పండుగ పూట పాఠశాలలో చదివే ఓ విద్యార్థి మృతి చెందడంతో కొత్తపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బ్రిడ్జిపై నుండి మానేరులో పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

- జమ్మికుంట గుంపుల మానేరు బ్రిడ్జిపై ఘటన

జమ్మికుంట, మార్చి14 (నినాదం న్యూస్) : జమ్మికుంట గుంపుల వాగు పై ఉన్న బ్రిడ్జి పై నుండి ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఓ కాలేజీ విద్యార్థి కారును తప్పించబోయి ప్రమాద వశాత్తు బ్రిడ్జి నుండి మానేరు వాగులో పడి తీవ్ర గాయాల పాల య్యాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన అబ్బు కార్తీక్ రెడ్డి (23) అనే విద్యార్థి ప్రతి నిత్యం మాదిరిగానే ఎస్సార్ కాలేజీ కి వెళ్ళాడు తిరిగి స్వగ్రామానికి వెళుతున్న తరుణంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ప్రమాదవశాత్తు బ్రిడ్జి పైనుండి పడి మానేరు వాగులో పడ్డాడు తీవ్రంగా గాయపడిన బాధితున్ని 108 ద్వారా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

- హోలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి
- ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్

జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్) : ప్రతినిత్యం వైద్య సేవలో బిజీగా ఉండే వైద్యులు హోలీ పండుగ వేడుకలను ఓకే చోట చేరి అంగరంగ వైభవంగా కుటుంబ సభ్యులతో జరుపుకున్నారు. హుజురాబాద్,జమ్మికుంట బ్రాంచ్ ఐఎంఏ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలను పట్టణంలోని వివిధ ప్రవేట్ ఆసుపత్రుల వైద్యులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రతినిత్యం వైద్య వృత్తిలో బిజీగా ఉండే వైద్యులు అంతా ఒకచోట చేరి కుటుంబ సభ్యులతో కలిసి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అంకం సుధాకర్ డాక్టర్ ఉడుగుల సురేష్ మాట్లాడుతూ హోలీ పండుగ వేడుకలు ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాన్ని నింపాలని చెడుపై మంచి గెలవడంతో జరుపుకునే ఆనందమైన పండుగ హోలీ పండుగ అని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకుంటారని వారు తెలిపారు. అనంతరం సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఐఎంఏ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అలాగే భవనం కొరకు గత ప్రభుత్వం కొంత స్థలాన్ని కేటాయించడం జరిగిందని దానిలో ఐఎంఏ భవన నిర్మాణం కొరకు డాక్టర్లందరూ తీసుకొని ఐఎంఏ భవన నిర్మాణం కోసం కృషి చేయాలని హోలీ ఉత్సవాలలో మహిళా డాక్టర్లు ఎంతో ఉత్సాహంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి పిల్లాపాపలతో ఆనందంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ప్రతినిత్యం పని ఒత్తిడితో ఎంతో బిజీగా ఉండే డాక్టర్లందరూ హోలీ పండుగ రోజు ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరు కలిసి పండగను ఆనందంగా జరుపుకోవాలని స్థానికులను అనంతరం వైద్య బృందం మొత్తం ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ తిరుపతయ్య డాక్టర్ బి రమేష్ తోపాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ కామిశెట్టి కిషోర్ డాక్టర్ ముషం సురేష్ డాక్టర్ రామకృష్ణ మహిళా డాక్టర్లు ప్రణీత అనిత డాక్టర్ వాణి డాక్టర్ మౌనిక డాక్టర్ రాణి డాక్టర్ ఎన్ పద్మజ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్య విరుద్ధం

- బిఆర్ఎస్ నగర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

కరీంనగర్, మర్చి 14(నినాదం న్యూస్) : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ లో బిఆర్ఎస్ నగర శాఖ తెలంగాణ చౌక్ లో చేపట్టిన ప్రభుత్వ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. తెలంగాణ చౌక్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నేతలు దహనం చేయబోగా పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్ నేతల చేతుల్లోంచి దిష్టిబొమ్మను పోలీసులు లాగేందుకు యత్నించగా ఇరువర్గాలు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఎట్టకేలకు పోలీసులు దిష్టిబొమ్మను లాక్కొని వాహనంలో తరలించారు. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్య విరుద్ధమని నేతలు తెలిపారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా అడ్డుకున్న పోలీసుల తీరుపై బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మైనారిటీ అధ్యక్షుడు మీర్ శౌకత్ ఆలి, విద్యార్థి అధ్యక్షుడు బొంకూరి మోహన్, శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడు చుక్క శ్రీనివాస్, వాజీద్, సతీష్, చేతికింది చంద్రశేఖర్, జెల్లోజి శ్రీనివాస్, మహేష్, అజయ్, ఖదీర్, ఇర్ఫాన్, నబీ, నిజాం, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయ 26వ వార్షికోత్సవ వేడుకలు

జమ్మికుంట, మార్చి 14 (నినాదం న్యూస్) : అపర శబరిమలైగా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 26వ వార్షిక మహోత్సవాలను అయ్యప్ప స్వామి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శబరిమలో ఉన్న అయ్యప్ప స్వామిని తలపించే విధంగా జమ్మికుంట పట్టణంలోని హుజురాబాద్ రోడ్ లో గత 26 సంవత్సరాల క్రితం అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. నేటికీ 26 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప సేవా సమితి కమిటీ సభ్యులు 26వ వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయ పూజారులు గణపతి పూజతో ప్రారంభించి 108 కళాశాలచే మంత్రింపజేసిన స్వామివారికి అభిషేకం నిర్వహించి గణపతి హోమము, నవవిధ అభిషేకము, పట్టు వస్త్రాలతో అలంకరణ, తో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయం ఏర్పాటుచేసి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం వందలాది మంది భక్తులు అయ్యప్ప మాల ధారణ చేసుకోవడం జరుగుతుందన్నారు. కోరిన కోర్కెలు తీర్చే అయ్యప్ప స్వామిని దర్శించుకొని భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్య క్షులు సిరిమల్లెజేందర్, రాజేంద్రప్ర సాద్, మనోహర్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ ,అశోక్, ప్రభాకర్ ,సురేందర్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా యువోత్సవం పోస్టర్స్ ఆవిష్కరణ

కరీంనగర్, మార్చి14 (నినాదం న్యూస్) : నెహ్రూ యువ కేంద్ర, కరీంనగర్ భారత ప్రభుత్వం క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రుత్వ శాఖ. నెహ్రూ యువ కేంద్రం సంగటితన్ ఆదేశాల మేరకు నెహ్రూ యువకేంద్ర కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో మర్చి 19న నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ జిల్లాస్థాయి యువ ఉత్సవ్ లో జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా, కవిత్వం, చిత్రలేఖనం, డిక్లమేషన్, మొబైల్ ఫోటోగ్రఫీ, సైన్స్ మేళా ఇండివిజువల్ మరియు గ్రూప్స్, కల్చరల్ డాన్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. కావున జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఘనంగా హోళీ సంబురాలు

వెల్గటూర్,మార్చి 14(నినాదం న్యూస్): మండల కేంద్రంలో శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో హోలీ పండగ సందడితో రోడ్లన్నీ రంగులమయంగా మారాయి. ఉదయం నుండే పిల్లలు, యువకులు, ప్రజలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని పలు యువజన సంఘాలకు చెందిన యువకులు ప్రధాన కూడళ్ల వద్ద ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంలో పలు సంఘాల నేతలు, యువత బైక్ ర్యాలీల ద్వారా హోలీ సంబరాలలో మునిగితేలారు. మండలంలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు,వ్యాపారస్తులు,ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, సుడా చైర్మన్

కరీంనగర్, మర్చి 14(నినాదం న్యూస్) : హోలీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదట ఎల్ఎండి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నాయకులు కార్యకర్తల సమక్షంలో రంగులు చల్లుకున్నారు. ఉత్సాహంగా పాటలకు స్టెప్పులు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి మాట్లాడుతూ ఈ రంగుల హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం నగర కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

- జిల్లా ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ఎస్ఎస్ బాధ్యులు

కరీంనగర్, మర్చి 14(నినాదం న్యూస్) : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంపర్క విభాగం కరీంనగర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ , ఆర్ డి ఓ , కేంద్రమంత్రి బండి సంజ య్ కుమార్‌తో పాటు ఇతర ప్రముఖులను ఆర్ఎస్ఎస్ బాధ్యులు డాక్టర్ రమణ చారి, నిరంజన చారి, ఎలగందు సత్యనారాయణ, పాక సత్యనారా యణ కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ఎస్ బాధ్యులు మాట్లాడుతూ, ఆధునిక కాలంలో సామాజిక సమైక్యత, సమిష్టి భావన కు ప్రత్యేకంగా నిలిచినట్లే హోలీ పండుగకు పురాణ నేపథ్యం ఉందన్నారు. ముఖ్యంగా కాముని దహనం, ప్రహ్లాద చరిత్ర ఈ పండుగతో ముడిపడి ఉన్నాయన్నారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందో త్సవాలు , ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మరింత పెంపొందాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.

జిల్లా టీఎన్జీవోల ఆధ్వర్యంలో హోలీ సంబురాలు

కరీంనగర్, మార్చి14 (నినాదం న్యూస్) : జేఏసీ చైర్మన్, టీ ఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు బ్యాండ్ భాజాలతో సాంప్రదాయ నృత్యాలతో డ్యాన్సులు చేస్తూ రంగులు చల్లుకున్నారు. వారి ఐకమత్యాన్ని చాటారు దాని తదాంతరం ర్యాలీగా డప్పు సప్పులతో డ్యాన్సులతో సందడి చేస్తూ వెళ్లి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ ని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేసీ హోలీ సంబరాలు షేర్ చేసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రపులు దేశాయ్ ఐఏఎస్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ కి హోలీ శుభాకాంక్షలు తెలియ పరిచారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ, హోలీ మన భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు లోతుగా పాతకపోయినా శక్తివంతమైన పండుగని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని ప్రజలు ఉద్యోగులు పండుగను భక్తి శ్రద్ధలతో కులాలకుతీతంగా ఉత్సాహంగా ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. జిల్లా అధికారు లతో కలిసి హోలీ సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. దీనిలో టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డం సుధాకర్, లక్ష్మీ నరసింహారావు, సబిత,కోశాధికరి, కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డితో పాటు, మహిళా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శారద, సబితా, సునీత, సరిత, విజయలక్ష్మి, శైలజ, సుస్మిత, రామా స్వరూప, రాధిక, రమున జిల్లా టీఎన్జిఓ నాయకులు రాజేశ్వరరావు, సర్దార్ హరిమేందర్ సింగ్, కేశవరెడ్డి, అభిషేక్ రెడ్డి,మహేష్, అజయ్, నారాయణ,అల్లే శ్రీనివాస్, బధిర మాట వినిగిరి లోపం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బధిర ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

- విజయ్ రావుపై కేసు నమోదు చేయాలి యూత్ కాంగ్రెస్ నేతలు

జమ్మికుంట, మార్చి14 (నినాదం న్యూస్) : ముఖ్యమంత్రి దేవర్ రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసి ఆయన చిత్రపటానికి రేబిస్ ఇంజక్షన్ ఇస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టిన కార్యక్రమాన్ని నిరసిస్తూ హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ రావు పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించేస్తాయి టిఆర్ఎస్ నేతలకు లేదని గడిచిన 10 సంవత్సరాలలో అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని వారు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ నియోజకవర్గంలోని అన్ని పోలీస్టేషన్లో ఆయనపై ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సందీప్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ బిసాడి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్

మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె

ప్రకటించిన యూఎఫ్‌బీయూ..!

ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వక పోవడంతో సమ్మెపై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కేడర్లలో నియామకాలు, వారంలో ఐదురోజుల పని తదితర డిమాండ్లపై చర్చించేందుకు యూఎఫ్‌బీయూ సభ్యులు ఐబీఏను కలిశారు. ఆయా డిమాండ్లపై ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని నేషనల్ కాన్ఫెదరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శి ఎల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తొమ్మిది బ్యాంక్ ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీ యూ ఇప్పటికే డిమాండ్లపై సమ్మె ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగి, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ సైతం ఉన్నది. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని సైతం యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోపించారు. గ్రాట్యూటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. యునైటెడ్ ఫోర్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెదరేషన్, నేషనల్ కాన్ఫెదరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన బ్యాంకుల సంఘాలు ఉన్నాయి.

భారత్‌లో అందుబాటులో గెలాక్సీ బుక్-5 సిరీస్ ల్యాప్‌టాప్స్.. టాప్ రేపుతున్న ఫీచర్లు

సామ్‌సంగ్ ప్రియులు ఎన్నో రోజులు నుంచి ఎదురుచూస్తున్న గెలాక్సీ బుక్-5 సిరీస్ ల్యాప్‌టా ప్స్‌ను ఆ కంపెనీ ఎట్టకేలకు భారత్‌లో లాంచ్ చేసింది. లేటెస్ట్ గెలాక్సీ బుక్ సిరీస్ ల్యాప్‌టాప్స్‌లో గెలాక్సీ బుక్-5 ప్రో, గెలాక్సీ బుక్-5 ప్రో 360, గెలాక్సీ బుక్-5 360 వేరియంట్స్ కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. ఈ ల్యాప్‌టాప్‌లో ఏఐ ఆధారిత ఫీచర్స్ కోసం కోసం 47 టీఓపీఎస్ వరకు ఇచ్చే ఎన్‌పీయూతో కూడిన తాజా ఇంటెల్ కోర్ అల్ట్రా సీపీయూ (సిరీస్ 2) గెలాక్సీ బుక్ 5 సిరీస్‌లో ఉన్నాయి. కోపైలట్ ప్లస్ పీసీల్లో 3కే వరకు రిజల్యూషన్ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ ల్యాప్‌టాప్‌లు ఒకే ఛార్జ్‌పై 25 గంటల వరకు పని చేస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. గెలాక్సీ బుక్-5 ప్రో 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్, 3కే రిజల్యూషన్‌తో 14 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. గెలాక్సీ బుక్-5 360 60 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 15.6 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్ఈడీ స్క్రీన్‌తో వస్తుండగా గెలాక్సీ బుక్-5 ప్రో 360 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 16 అంగుళాల ఎమోఎల్ఈడీ 3కే డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది. సామ్‌సంగ్ గెలాక్సీ బుక్-5 సిరీస్ ల్యాప్‌టాప్స్ ఐ5 లేదా ఐ 7 అల్ట్రా ప్రాసెసర్‌లను అందిస్తోంది. ఈ మూడు వెర్షన్‌లు 16 జీబీ +256 జీబీ, 32 జీబీ + 512 జీబీ, 1 టీబీ వేరియంట్స్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ కొత్త గెలాక్సీ బుక్ 5 సిరీస్‌లో మైక్రోసాఫ్ట్ ఫోన్ లింక్, క్విక్ షేర్, మల్టీ-కంట్రోల్ వంటి అనేక ఏఐ ఆధారిత ఫీచర్లు ఉన్నాయి. ఇవి గెలాక్సీ ఏఐ సూట్‌తో పాటు సజావుగా మల్టీ సిస్టమ్ కమ్యూనికేషన్‌ను అనుమతిస్తాయి. గెలాక్సీ బుక్-5 ప్రో ల్యాప్‌టాప్స్‌లో 360 స్టీరియో స్పీకర్లు ఆకర్షిస్తున్నాయి. గెలాక్సీ బుక్ 5 ప్రో, ప్రో 360 క్వాడ్ స్పీకర్లను కలిగి ఉన్నాయి. మెరుగైన ఆడియో అనుభవం కోసం అన్ని మోడళ్లు డాల్బీ అట్మోస్‌కు మద్దతు ఇస్తాయి.

అదనంగా ప్రతి వేరియంట్‌లో అధిక నాణ్యత వీడియో కాల్‌ల కోసం 2 ఎంపీ ఫుల్ హెచ్‌డీ వెబ్‌క్యామ్ ఉంటుంది. గెలాక్సీ బుక్-5 5 360 ధర రూ.1,14,990 నుంచి ప్రారంభమవుతుంది. అయితే గెలాక్సీ బుక్-5 ప్రో, గెలాక్సీ బుక్-5 ప్రో 360 ధర వరుసగా రూ.1,31,990 మరియు రూ.1,55,990గా ఉన్నాయి. ఈ మూడు మోడళ్లు సామ్‌సంగ్ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు సామ్‌సంగ్ ఇండియా స్మార్ట్ కేఫ్స్‌తో పాటు అధీకృత రిటైల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రీ-ఆర్డర్ కోసం అందుబాటులో ఉన్నాయి. ఈ ల్యాప్‌టాప్స్ మార్చి 20, 2025 నుంచి వినియోగాదారులకు అందుబాటులో ఉంటాయి.

మీరు సెకండ్ హ్యాండ్ కారు తీసుకుంటున్నారా?

కొంతమంది కారును కొనుగోలు చేసే ముందు డ్రైవింగ్‌ను ఫర్‌ఫెక్ట్ చేసుకునేందుకు సెకండ్ హ్యాండ్ కారు కొంటుంటారు. కొత్త కారు కొనేంత బడ్జెట్ లేకపోవడంతో కొందరు వాడిన కారును కూడా కొంటారు. భారతదేశంలో కొత్త కార్లతో పాటు యూజ్డ్ కార్ మార్కెట్ కూడా అభివృద్ధి చెందుతోంది.. ఈ రోజుల్లో కారు కొనేందుకు సామాన్యుడు సైతం ఇష్టపడుతున్నాడు. కొత్త కారు కొనాలంటే బడ్జెట్ లేని వారు సెకండ్ హ్యాండ్ కారును కొంటున్నారు. ఎందుకంటే లక్షన్నర, రెండు లక్షల్లోని మంచి కారు లభిస్తోంది. అయితే మీరు సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేస్తున్నారంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. అన్ని విషయాలను పరిశీలించిన తర్వాతే సెకండ్ హ్యాండ్ కారును కోనాలని, లేకుంటే నష్టాల్లో కూరుకుపోతారని నిపుణులు చెబుతున్నారు.

కారు పరిస్థితిని తనిఖీ చేయండి: ఉపయోగించిన కారును కొనుగోలు చేసే ముందు దాని పరిస్థితిని తనిఖీ చేయండి. మీకు కారు సాంకేతిక అంశాల గురించి మంచి అవగాహన ఉంటే, మీరు పాత కారును క్షుణ్ణంగా తనిఖీ చేయవచ్చు. లేకపోతే మీరు మంచి, నమ్మకమైన మెకానిక్ సహాయం తీసుకోవచ్చు. బయటి నుండి పాత కారు అందంగా కనిపించవచ్చు. కానీ మంచి మెకానిక్ కారు చిన్న, పెద్ద లోపాలను బహిర్గతం చేయవచ్చు.

ఇంజిన్, గేర్‌బాక్స్‌ని తనిఖీ చేయండి: కారు ఇంజిన్, గేర్‌బాక్స్ పరిస్థితి చాలా ముఖ్యం. ఇంజిన్ శబ్దం, ఆయిల్ లీక్‌లు, గేర్ షిఫ్టింగ్ సాఫీగా ఉందా అనే విషయాలను పరిశీలించడం చాలా ముఖ్యం.

కారు బాడీ, రంగు: కారు బాడీ, రంగుపై శ్రద్ధ వహించండి. ఏదైనా అసాధారణ డెంట్‌లు, గీతలు, రంగు సమస్యలుంటే కారు రిపేర్ చేయబడి ఉండవచ్చు. పెయింట్ నాణ్యతను సరిగ్గా తనిఖీ చేయండి. అది పెయింట్ చేయబడిన కారు అయితే గతంలో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అలాగే కారులోని విడిభాగాలు అసలైనవా కాదా అనేది చూడాలి.

ఇంధన కోట్: ఈ రోజుల్లో చాలా మంది తమ కార్లలో సిఎన్‌జిని ఇంధనంగా ఉపయోగిస్తున్నారు. అయితే ఇది కారు ఆర్సీలో నమోదై ఉండదు. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసేటప్పుడు అది పనిచేసే ఇంధనాన్ని ఆర్‌సిలో పేర్కొనాలని గుర్తుంచుకోండి. తద్వారా మీరు భవిష్యత్తులో సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు.

సైలెన్సర్ పొగ తనిఖీ: వాహనం సైలెన్సర్ నుండి వచ్చే పొగపై శ్రద్ధ వహించండి. సైలెన్సర్ నుండి నలుపు లేదా నీలం రంగు పొగ వస్తుంటే ఇంజిన్‌లో కొంత లోపం ఉండవచ్చు. ఇంజిన్‌లో ఆయిల్ లీకేజీ సమస్య కారణంగా పొగ రంగు నలుపు లేదా నీలం కావచ్చు. టెస్ట్ డ్రైవ్ సమయంలో మీతో పాటు పరిజ్ఞానం ఉన్న మెకానిక్‌ను తీసుకెళ్లడం మంచిది. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసేటప్పుడు కారు హెడ్ లైట్, టెయిల్ లైట్, ఇండికేటర్, ఏసీని జాగ్రత్తగా చెక్ చేయండి. కొన్నిసార్లు ఈ విషయాలు భారీ ఖర్చులకు దారి తీయవచ్చు. అందుకే సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఛాసిస్ నంబర్ చెక్ చేసుకోండి. పేపర్‌పై రాసిన ఛాసిస్ నంబర్, కారుపై రాసిన ఛాసిస్ నంబర్‌తో సరిపోలుతుందనినిర్ధారించుకోండి. ఈ రెండింటికి వేర్వేరు నంబర్లు ఉంటే కారు కొనకండి.

టెస్ట్ డ్రైవ్ తీసుకోండి: ఒకసారి కారు టెస్ట్ డ్రైవ్ చేయండి. సుమారు 20 నిమిషాల పాటు వివిధ వేగంతో కారును నడపండి. దాని సహాయంతో మీరు కారు పరిస్థితి, ఆకృతిని ఖచ్చితంగా అంచనా వేయగలుగుతారు. కారులో ఏదైనా లోపం ఉంటే అది కూడా తెలుస్తుంది.

ఎన్నో వ్యాధులకు దివ్యౌషధం..!

కూరగాయలు ఆరోగ్యానికి ప్రకృతి ప్రసాధించిన వరంలా భావిస్తారు. ఎందుకంటే వాటిలో వందలాది పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు శరీర పనితీరును మెరుగుపరచడంలో, వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. అలాంటి కూరగాల్లో ఒకటి సొరకాయ.. ప్రతి సీజన్‌లోనూ సొరకాయను సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. ఎందుకంటే సొరకాయను పోషకాల నిధిగా పిలుస్తారు. ఇది అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. అందుకే దీనిని ఏడాది పొడవునా తినవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చర్మం నుండి గుండె వరకు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.. ఆయుర్వేదంలో కూడా సొరకాయను ఔషధంగా పరిగణిస్తారు.

డైటీషియన్ల ప్రకారం... సొరకాయలో ఫైబర్, నీరు, విటమిన్ సి, విటమిన్ బి, ఐరన్, కాల్షియం, సోడియం వంటి పెద్ద మొత్తంలో పోషకాలు ఉన్నాయని చెప్పారు. సొరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. సొరకాయలో లభించే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇనుము హిమోగ్లోబిన్ లోపాన్ని అధిగమించడంలో సహాయపడుతుంది. కాల్షియం ఎముకలు, దంతాలను బలపరుస్తుంది. సొరకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీంతో బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. సొరకాయలో లభించే పోషకాలు డయాబెటిస్, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ సొరకాయ తినడం వల్ల రక్తంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో మంటను తగ్గించడంలో కూడా సొరకాయ సహాయపడుతుంది. ఇది దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఫైబర్‌తో పాటు, సొరకాయలో రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే పోషకాలు కూడా ఉన్నాయి. మధుమేహ రోగులకు సొరకాయ కూర లేదా రసం చాలా ప్రయోజనకరం. దీన్ని తినడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉండదు. గుండె, కాలేయ ఆరోగ్యానికి సొరకాయ చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలిపారు. సొరకాయలో అధిక మొత్తంలో ఫైబర్, నీరు ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనితో పాటు, పొట్లకాయలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇది శరీరం నుండి విష వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. తద్వారా కాలేయం పనితీరును మెరుగుపరుస్తుంది.

జామ ఆకులతో

అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!

వారానికి మూడు సార్లు జామ ఆకులను నమలడం వలన జీర్ణక్రియను మెరుగుపర్చడం, రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యం, గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. జామ ఆకుల్లో ఉన్న సహజ సమ్మేళనాలు మన శరీరానికి ఆరోగ్యం, కాంతిని అందిస్తాయి.

రోగనిరోధక శక్తి

జామ ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉండటంతో మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటి ద్వారా మన శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సత్వర సహాయం పొందుతుంది. పచ్చిగా లేదా వేడి నీటిలో నానబెట్టిన జామ ఆకులను తాగడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది.

జీర్ణక్రియ

జామ ఆకులు గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచటానికి ఉపయోగపడతాయి. అజీర్ణం, ఉబ్బరం తగ్గించటానికి ఈ ఆకులు సహాయపడతాయి. భోజనం ముందు 2-3 తాజా ఆకులను నమలడం ద్వారా మెరుగైన జీర్ణక్రియ కలుగుతుంది.

మధుమేహం

జామ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల మధుమేహం ఉన్నవారికి మంచి ప్రయోజనాలు కలుగుతాయి. జామ ఆకుల టీ తాగడం లేదా భోజనం తర్వాత పచ్చి జామ ఆకులను నమలడం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి దోహదం చేస్తుంది.

గుండె ఆరోగ్యం

జామ ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడతాయి. 2-3 ఆకులను క్రమం తప్పకుండా నమలడం లేదా జామ ఆకు టీ తాగడం గుండె ఆరోగ్యానికి మంచిదిగా ఉంటుంది.

నోటి ఇన్ఫెక్షన్లు

జామ ఆకుల్లో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉండడం వల్ల ఇవి చిగుళ్ల వ్యాధి, దుర్వాసన, కావిటీస్ ను తగ్గిస్తాయి. నోటి పరిశుభ్రత కోసం తాజా ఆకులను నమలడం లేదా పుక్కిలించడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు.

చర్మ ఆరోగ్యం

జామ ఆకులు మొటిమలు, చర్మంపై మచ్చలను తగ్గించటంలో సహాయపడుతాయి. ఆకులను పేస్ట్ లాగా చేసి నేరుగా ముఖానికి పూయడం లేదా తాజా ఆకులను నమలడం ద్వారా చర్మ ఆరోగ్యానికి ప్రయోజనం కలుగుతుంది.

ఋతు తిమ్మిరి

జామ ఆకుల యాంటీ స్పాస్మోడిక్ ప్రభావాలు ఋతు సమయంలో కలిగే నొప్పులను తగ్గించటంలో సహాయపడతాయి. టీగా తయారు చేసి గోరువెచ్చగా త్రాగడం వల్ల ఋతు తిమ్మిరి నుండి ఉపశమనం పొందవచ్చు.

దగ్గు, జలుబు

జామ ఆకులు సహజమైన కఫ్ నిరోధకంగా పనిచేస్తాయి. ఇవి శ్లేష్మాన్ని తగ్గించటంలో, గొంతు చికాకును తొలగించటంలో సహాయపడతాయి. తేనెతో కలిపి జామ ఆకు టీ తాగడం వల్ల దగ్గు, జలుబు నుండి ఉపశమనం పొందవచ్చు.



సాగునీటి కోసం తండ్లాట

ఎస్సారెస్పీ కాల్వ సాగునీటి కోసం విస్సంపల్లి రైతుల నిరీక్షణ

- చేతికొచ్చిన పంట.. పశువులకు మేత
- ఫైర్లు కాపాడుకునేందుకు పడరాని పాట్లు
- రైతులను పట్టించుకుని ప్రజాప్రతినిధులు అధికారులు - ఆశలు ఆవిరే

డోర్నకల్/చిన్న గూడూరు మార్చ్ 13(నినాదం న్యూస్): మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని విస్సంపల్లి తుమ్మలచెరువు మత్తడి కింద ఉన్న వరి పొలాలు ఎండిపోయి రైతుల పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి...పొట్ట దశలో ఉన్న పైర్లు కండ్ల ముందు ఎండిపోతుంటే రైతులు కన్నీరు పెడుతున్నారు.. తుమ్మల చెరువు నుండి సాగునీరు వస్తాయనే భరోసాతో దాదాపుగా 60 ఎకరాలలో వరి సాగు చేయగా ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు అందక చేతికొచ్చిన పంట పశు వుల మేతకు పాలైపోయిందని గోడున విలపిస్తున్నారు... డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ దృష్టికి సాగునీరు అందడం లేదని తీసుకువెళ్లిన రైతుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.. ఒక ఎకరం వరి సాగు కోసం సుమారుగా 30 వేల రూపాయలు అధిక వడ్డీలకి అప్పులు చేసి సాగు చేస్తే సాగునీరు అంద క వరి పంటలు ఎండిపోతున్నాయని వాపో యారు.. రైతులు బొమ్మ శ్రీశైలం, లింగన్న, బిక్షం, స్వప్న, వడ్లకొండ నాగయ్య 10 ఎకరాల వరి పొలం ఎండిపోయిందన్నారు.ఎస్సారెస్పీ కాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించడంలో ఎస్సారెస్పీ ఏఈ రాజ్ కుమార్ పూర్తిగా విఫలమయ్యారన్నారు.ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాధికారులు తక్షణమే స్పందించి సాగునీరును విడు దల చేయాలని కోరారు..

పట్టించుకొని ఎస్సారెస్పీ ఏఈ రాజ్ కుమార్

ఎస్సారెస్పీ కాల్వ ద్వారా వస్తున్న సాగునీరును లక్ష్మ తండా,బాల్య తండా,జీన్య తండా రైతులు కాల్వకు అడ్డుగా రాళ్లను,మట్టి పోసి ఆపుకుంటున్నారని దిగువ ఉన్న రైతులకు నీళ్లు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఎస్సారెస్పీ ఏఈ రాజ్ కుమార్ దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు... సాగునీరు కోసం కొట్లాడుకున్న విషయం ఏఈ తెలిసి కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.. సాగునీరు దిగువ ఉన్న రైతులకు అందించడంలో ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారన్నారు..రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో 24 గంటల ఉచిత కరెంటు, పంటకు సరిపోను సాగునీరు అందజేసి రైతులను ఆదుకున్నారన్నారు.. కావున తక్షణమే ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి సాగునీరు అందే విధంగా చూడాలన్నారు...

రైతు బొమ్మలింగన్న, చిన్న గూడూర్ విస్సంపల్లి

రైతుల గోడును వినని ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ను ఫోను ద్వారా సమాచారం తెలిపిన రైతుల సాగునీటి కష్టాలను తీర్చ లేదన్నారు.. ప్రజలకు అందుబాటులో ఉండి రైతుల సమస్యలను తీరుస్తారనే నమ్మకంతో కాంగ్రెస్ కార్యకర్తగా 50వేల రూపాయల సొంత డబ్బును ఖర్చుపెట్టి ఎమ్మెల్యే గెలుపులో పాత్ర పోషించిన గాని ఎలాంటి ప్రయోజనం రైతులకు చేకూర్చలేదన్నారు...ఎస్సారెస్పీ ఏఈ రాజ్ కుమార్ కూడా రైతులకు సాగునీరు అందజేయలేదన్నారు. పూర్తిగా పంటలు ఎండకు ముందే ఎస్సారెస్పీ పిల్ల కాలువ 18 ఎల్ ద్వారా సాగునీరు అందించి పంటలను కాపాడాలన్నారు..

రైతు బొమ్మ శ్రీశైలం,విస్సంపల్లి చిన్న గూడూర్

ఎండిన పంటలు... ఆశలు ఆవిరే

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రైతులకు సాగునీరు అందించి,రైతు సమస్యలను తీరుస్తారనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించుకుంటే రైతుల సమస్యలను వినడానికి ప్రజా ప్రతినిధులు అందుబాటులో లేకుండా పోతున్నారని వాపోయారు... ఆరుగాలం కష్టించి...పండించిన పంట రైతుల చేతికి వచ్చే సమయంలో సాగునీరు అందక పూర్తిగా వరి పంటలు ఎండిపోయి పశువులకు మేతగా మారిందన్నారు.. ఎండిన పంటలకు ప్రభుత్వ నష్టపరిహారం అందించే విధంగా చూడాలన్నారు.

రైతు వడ్లకొండ నాగయ్య, విస్సంపల్లి చిన్న గూడూర్

స్వామి వారి కళ్యాణంలో ప్రభుత్వ విప్, వివేక్

ధర్మారం మార్చి 14 (నినాదం న్యూస్): మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం ధర్మారం మండలం కి చెందిన నర్సింహులు పల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద వేయించిన కరెంట్ పోల్స్ ను పరిశీలించారు. దేవాలయం వద్ద కరెంట్ పోల్స్ వేయించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే

- రోడ్డు పక్కన ప్రమాదకరంగా బావులు
- సూచికలు ఏర్పాటు చేయాలని వాహనదారులు వినతి

సుల్తానాబాద్, మార్చి 14 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ నుండి సుద్దాల వరకు గల రోడ్డు ప క్కనే వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నా యి. బావులకు రక్షణ గోడ లేకపోవడంతో తమకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోనని, వాహన దారులు, బాట సారులు తీవ్ర భయ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ బావులు రోడ్డుకు ఆనుకొని చుట్టూ పొదలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమా దం జరుగుతుందని ప్రజలు, ద్విచక్ర వాహన దా రులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఈ బావులకు రక్షణ గోడలు కూడా సైతం లేదు, అయితే రోడ్డు పక్కన ఉన్న బావులకు రక్షణ గోడ కూడా నిర్మాణం చేపట్టాలని కోరుచున్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగ కుండా బావుల వద్ద ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రజలు కోరారు.

వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

సుల్తానాబాద్, మార్చి 14 (నినాదం న్యూస్): మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే పండుగలను ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం సుల్తానాబాద్ ప్ర భుత్వ జూనియర్ కళాశాల మైదా నంలో వాకర్స్ సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోలీ అనేది రంగుల పండుగ విభేదాలను తొలగించి స్నే హం, ఐక్యతను పెంపొందించే ప్రత్యేకమైన పర్వది నమని పేర్కొన్నారు. సమాజంలో అందరూ సఖ్య తగా, సోదరభావంతో కలిసిమెలిసి ఉండేందుకు ఇలాంటి పండుగలు ఎంతో దోహదపడతాయని, ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలియ జేసుకు న్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు

మంథని టౌన్ మార్చి 14 (నినాదం న్యూస్) మంథని పట్టణంలో శుక్రవారం హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ఆటపాటలతో హోలీ కేళి లో రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ సంబరాలు జరుపుకున్నారు. యువకులు ప్రధాన వీధుల గుండా తిరుగుతూస్నేహితులు,బంధువులను కలిసి రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళలు ఒకరిపై ఒకరు వసంతాలు చల్లుకుంటూ ఆనందోత్సవాలు చేసుకున్నారు. హోలీ సందర్భంగా పట్టణంలో మధ్యాహ్నం వరకు వ్యాపార వాణిజ్య కేంద్రాలు మూసి ఉంచారు.

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు

-పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్, మార్చి 14(నినాదం న్యూస్): ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక గా నిలుస్తాయని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మ నోహర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మాజీ కౌన్సిల ర్ గొట్టం లక్ష్మి మల్లయ్య (గొట్టం మహేష్) ఆధ్వ ర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లీం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోన్నమనేని బాలాజీ రావు, పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణ ప తి, బిఆర్ఎస్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వ హీద్, కూకట్ల గోపి, ఎండి కలీం, రఫిక్,తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 14 (నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన తలండి రవి గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. కౌటాల ఎస్సై మధుకర్ కథనం ప్రకారం...మృతుడు రవి గత కొంత కాలంగా తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో గురువారం గ్రామంలో హోలీ ఆడి తాగిన మైకంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఈస్గాం లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడనీ తెలిపారు. తండ్రి తలాండి చిన్నన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుకర్ తెలిపారు.

ప్రజాపాలన కాదు ఇది... నియంతృత్వ పాలన

- భయంతోనే బిఆర్ఎస్ గొంతునొక్కే ప్రయత్నం
- బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్

పెద్దపల్లి,మార్చి14(నినాదం న్యూస్): ప్రజాపాలన కాదు ఇది-నియంతృత్వ పాలన అని కాంగ్రెస్ పార్టీ భయంతోనే బిఆర్ఎస్ గొంతునొక్కే ప్రయత్నం బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఆరోపించారు. ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడంఏంటని బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారంపెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ కూడలిలో,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, ఎలిగేడు బిఆర్ఎస్ నాయకులు తానిపర్తి మోహన్ రావు మాట్లాడుతూ 420 హామీలపై కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని,ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను వంచించిన మోసాలపై అసెంబ్లీలో సమాధానం చెప్పాల్సి వస్తుందని జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్‌లతో, అసెంబ్లీలో అకారణంగా జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని దుయ్యబట్టారు. ప్రజలకు మాయమాటలు చెప్పి,ప్రజలను వంచించి పార్టీ గద్దెనెక్కి,అధికారం వచ్చాక ప్రజలకు ఎటువంటి న్యాయం చేయకుండా కాలయాపన చేయడం మంచిది కాదని అన్నారు. ఇచ్చిన 420 హామీలపై నిలదీస్తే సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు. మీ అబద్ధాల హామీలను ప్రతి బిడ్డకు తెలియజేసే విధంగా బి.ఆర్.ఎస్,పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రతి మహిళా తల్లులకు ఇస్తానన్న రూ.2500 లు ఎక్కడని, పెన్షన్లు 2000 బదులు 4000 లు ఏమైనట్లు అని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్,నాయకులు తానిపర్తి మోహన్రావు,సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్,లైసెట్టి బిక్షపతి,ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్,వైద శ్రీనివాస్,పల్లె మధు, బొంకూరి అఖిల్,ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్,ఫహీమ్, వాహిద్,గాజుల అరుణ్,బాలసాని నరేష్ గౌడ్,ప్రేమ్ కుమార్,ఆకుల శ్రీనివాస్,వేణుగోపాలరావు, కుమార్, తీగల సదయ్య, పి.ఎ.సి.ఎస్,డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్,మేకల కుమార్ యాదవ్,సలేంద్ర శ్రీనివాస్, రమేష్ లు నాయకులు బొంకూరి మధు,మహబూబ్, గుర్రం అనిల్ కుమార్,అఫ్జల్ బాబా,కుక్క మనోజ్, సంతోష్,సల్లులతో పెద్ద ఎత్తున బి.ఆర్.ఎస్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నూకల బానయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే వివేక్

మంథని టౌన్ మార్చి 14 (నినాదం న్యూస్) మాల మహానాడు రాష్ట్ర నాయకుడు నూకల బానయ్య అనారోగ్యం చేత హైదరాబాద్ నిమ్స్ లో 25 రోజులుగా చికిత్స పొంది మంథని స్వగృహానికి వచ్చిన విషయం తెలుసుకున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం నూకల బానయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం పాలయ్యామని అధైర్యపడవద్దని ఎల్లవేళలా మీకు అండగా ఉంటామని వివేక్ హామీ ఇచ్చారు. ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మాల మహానాడు నాయకుల కోరిక మేరకు పట్టణంలోని మాల మహానాడు కమ్యూనిటీ హాల్ ను సందర్శించి నాయకులను కలుసుకొని సంఘం యొక్క కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులునూకల శంకర్, కొవ్వూరి రాజలింగు, జంజర్ల రాజు, అప్పాల పోచమల్లయ్య, బోగే లింగయ్య, బడికెల నర్సయ్య, దాసరి గట్టయ్య, ముంత పోచయ్య, గడిపెల్లి అజయ్,దార మధు, జంజర్ల శంకర్,పొనగంటి రమేష్, దాసరి రాజేశం, నూకల సురేందర్, నూకల కమల్, ఆర్ల దేవేందర్, జంజర్ల సుదర్శన్, ఆర్ల క్రాంతి, కొవ్వరి వేణు ప్రసాద్, ఆర్ల జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం : కుమార్

మంథని టౌన్ మార్చి 14 (నినాదం న్యూస్) ఆరోగ్యమే గొప్ప భాగ్యమని ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని ,మన శరీరానికి, మనసుకు,సమాజానికి మంచి ఆరోగ్యం ఉంటే అన్ని భాగ్యాల కంటే మించినదని ఈ రోజుల్లో ఆస్తి ఉంటే అదృష్టవంతులు కాదని ఆరోగ్యంగా ఉంటేనే అదృష్టవంతులని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే లేచి నడవడం ఆరోగ్యానికి ఎంతో మేలుకరమని వాకింగ్ చేయడం వ్యాయామం చేయడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా వాకర్స్ చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా రంగులు పూసుకుని ఒకరినొకరు పలకరించుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ నృత్యాలు చేస్తూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు. అనంతరం వాకార్స్ కు తేనేటి విందు, సహపంక్తి అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, చిట్టిమెల్ల సంతోష్, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, క్రీడా కార్యదర్శి మూడెత్తుల సమ్మయ్య, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ ఆర్ రాజేందర్ గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్ తో పాటు మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతారాజు సమ్మయ్య, ఓపెన్ జిమ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కాకతీయ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే

మంథని మార్చి 14(నినాదం న్యూస్): మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో గురువారం రాత్రి ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అల రించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి డైరెక్టర్లు కిరణ్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కుట్రపూరితం : బిఆర్ఎస్ నాయకులు

చెన్నూరు, మార్చి 14(నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు జగదీష్ రెడ్డి ని కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు....శుక్రవారం సాయంత్రం చెన్నూర్ పట్టణ బస్టాండ్ లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జగదీశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రశ్నించే గొంతుకను నొప్పి వేసే విధంగా సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం ఇది హేమానియా మైన చర్య అని పేర్కొన్నారు. జగదీశ్వర్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలను అబద్ధాలను అడిగినందుకు అసెంబ్లీలో ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ భాగోతం తెలంగాణ ప్రజలకు అర్థమయితది ప్రభుత్వం ఇబ్బందులు పడుతుందని గ్రహించి సస్పెండ్ చేశారని పేర్కొన్నారు.

వాసవీ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

సుల్తానాబాద్, మార్చి 14 (నినాదం న్యూస్): హోలీ పండుగను పురస్క రించుకొని స్థానిక సు ల్తానా బాద్ పట్టణంలోని వైశ్య భవన్ లో వాసవి వనిత క్వీన్ సభ్యులు, మహిళ మణులు అందరూ హోలీ వేడుక వేడుకను రంగులు చల్లుకొని చాలా బ్రహ్మాండంగా వేడుకను జరుపుకున్నారు. ఈ కా ర్యక్రమంలో క్యాబినెట్ జాయింట్ సెక్రటరీలు యాంసాని రమాదేవి, బాదం వాణి అధ్యక్షురాలు పల్లా సౌమ్య, సెక్రటరీ పల్లా అలేఖ్య, వాయిస్ ప్రెసిడెంట్లు వర్షిని వాణి, పల్లా వాణి క్లబ్ సభ్యులు వ సుధ రాజమణి అన్నపూర్ణ లక్ష్మి జమున కవిత రూప రాగిణి సుమతి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కవితకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌశిక లత

గోదావరిఖని మార్చి 13 (నినాదం న్యూస్): కల్వకుంట్ల కవిత జన్మ దినం సందర్భంగా గురువారం హైదరాబాద్ తన నివాసంలో తెలంగాణ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు రామగుండం ఆడపడుచు కౌశిక లత పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

హోలీ .. ఆనందాల కేళి

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 14(నినాదం న్యూస్) : జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకోగా వాడవాడలు వర్ణ శోభితమయ్యాయి. యువతీ యువకులు చిన్నారులు పెద్దలు సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ హుషారుగా గడపారు. యువతీ యువకులు కేరింతలతో సందడి చేశారు. యువకులు బైకులపై తిరుగుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. నస్పూర్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హోలీ వేడుకలు నిర్వహించగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్మిక క్షేత్రం.. గులాబీ రంగుల మయం

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 14(నినాదం న్యూస్): శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి ఉద్యోగులు, టీబీజీకేఎస్ నాయకులు శుక్రవారం హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. శ్రీరాంపూర్ కాలనీలోని కార్మికుని విగ్రహం వద్ద టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆటా పాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు హోలీ పండగను జరుపుకున్నారు. కార్యకర్తలు, నాయకులు గులాబీ దుస్తులు ధరించి మోటార్ సైకిల్ ర్యాలీగా వెళ్లి పలువురికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. గులాబీ రంగులు చల్లుకుంటూ పండగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, నాయకులు గొర్ల సంతోష్, ఉత్తేతెడ్డి, లక్ష్మణ్, రఫీఖ్ తదితరులు పాల్గొన్నారు.

హోలీ.. మిగిల్చిన విషాదం

చెన్నూరు, మార్చి 14(నినాదం న్యూస్) : హోలీ పండుగ రోజు విషాదం నెలకొంది. అప్పటివరకు స్నేహితులతో సంతోషంగా రంగులు చల్లుకుంటూ సెల్ఫీలు తీసుకుంటూ ఉత్సాహంగా గడిపిన యువకుడు స్నానం చేసేందుకు నదిలో వెళ్ళి శవమై తేలాడు. ఈ విషాదకర సంఘటన వేమనపల్లి మండలంలో చోటు చేసుకుంది. వేమనపల్లి మండల కేంద్రానికి చెందిన కంపెనీల బాపు లక్ష్మి దంపతుల కుమారుడు రాజ్ కుమార్ (19) డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. శుక్రవారం హోలీ పండుగ కావడంతో తన స్నేహితులతో రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం యువకుడు తన స్నేహితులతో కలిసి ప్రాణహిత నదిలో స్థానానికి వెళ్లాడు. ఈత సరిగా రాకపోవడంతో నదిలో గల్లంతయ్యాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈత గాళ్ళ సహాయంతో మృతి చెందిన రాజ్ కుమార్ ను ఒడ్డుకు చేర్చారు. హోలీ పండుగ రోజు మృతి చెందడంతో మండల కేంద్రంలో విషాదం నెలకొంది.

హోలీ బందోబస్తును పరిశీలించిన
కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్, మార్చి 14(నినాదం న్యూస్) : హోలీ పండుగ సందర్భంగా కరీంనగర్ నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యటించారు. నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రార్థన మందిరాలు, ప్రధాన కూడళ్ళ వద్ద ఏర్పాటు, చేసిన బందోబస్తును ఆయన స్వయంగా పరిశీలించారు. కమిషనరేట్ ప్రజలందరికీ కరీంనగర్ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

షూటింగ్‌లో గాయపడ్డ హీరోయిన్..

నుదుటిపై 13 కుట్లు

ఈ మధ్య సినీ ప్రముఖులు షూటింగ్స్‌లో ఎక్కువగా గాయపడటం సంబంధించిన వార్తలు వింటూ వస్తున్నాం. రిస్కీ స్టంట్స్ చేస్తూ లేని పోని సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే రీసెంట్‌గా ఓ హీరోయిన్‌కి యాక్సిడెంట్ జరగగా, ఆమెని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమె నుదుటిన 13 కుట్లు వేసి చికిత్స చేశారు. ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు భాగ్య శ్రీ. సల్మాన్ ఖాన్‌తో కలిసి మైనే ప్యార్ కియా అంటూ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన ఈ అందాల చిన్నది మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసింది. వ్యాపారవేత్త వ్యాపారవేత్త హిమాలయ్ దస్సానిని పెళ్లి చేసుకుని సినిమాలకు శాశ్వతంగా దూరమైంది. ఈ మధ్య పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రాధే శ్యామ్ చిత్రంలో కీలక పాత్ర పోషించింది. రీఎంట్రీ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడడంతో భాగ్య శ్రీ అభిమానులు అప్సెట్ అయ్యారు. అయితే భాగ్ర శ్రీ సినిమా షూటింగ్‌లో కాకుండా గేమ్ ఆడుతూ గాయపడడం చర్చనీయాంశం అయింది. దాదాపు సినిమా స్టార్స్ అందరు సెట్స్‌లోనే ఎక్కువ గాయపడుతుంటారు. కాని భాగ్య శ్రీ పికిల్ బాల్ ఆడుతుండగా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ఫోటోలు, తలకి బ్యాండేజ్‌తో ఉన్న ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 13 కుట్లు ఆమెకి పడగా, ఫొటోలలో చాలా ప్రశాంతంగా కనిపిస్తుంది. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.భాగ్యశ్రీ 1989 లో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించింది. ఆమె నటించిన మొదటి సినిమా 'మైనే ప్యార్ కియా' కాగా, ఇందులో సల్మాన్ ఖాన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. మొదటి సినిమానే సూపర్ హిట్ కావడంతో భాగ్యశ్రీకి ఫిల్మ్‌ఫేర్ అవార్డు కూడా వచ్చింది. ఆ తర్వాత తెలుగుతో పాటు బెంగాలీ, కన్నడ, భోజ్‌పురి, మరాఠీ వంటి భాషల్లోనూ మెరిసిందీ. చివరిగా లైఫ్ హిల్ గయూ అనే వెబ్ సిరీస్‌లో కనిపించింది. 2023లో నాలుగు సినిమాల్లో నటించిన భాగ్యశ్రీ ఆ తర్వాత కొత్తగా సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. 60కి చేరువ అవుతున్నా ఆమె గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు.భాగ్య శ్రీ ఆరోగ్యానికి పెద్ద ప్రమాదం ఏమి లేదని ఈ రోజు లేదా రేపు ఆమెని డిశ్చార్జ్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.

పాపం సమ్మయ్య రెండు కాళ్లు పనిచేయవు

'వీల్ చైర్‌కే పరిమితం ఆదుకోండి'

జవహర్ నగర్ మార్చ్ 14 (నినాదం న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ సంతోష్ నగర్ లో సమ్మయ్య తన భార్య ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నాడు. ఈయనకు రెండు కాళ్లు పనిచేయవు బతకడానికి ఇబ్బందిగా ఉందంటూ సమ్మయ్య (38) ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. శుక్రవారం విలేకరులతో తన గోడును వెల్లబోసుకున్నాడు. ఐదేళ్ల క్రితం జరిగిన ప్రమాదంలో తన రెండు కాళ్లు పోగొట్టుకొని వీల్ చైర్ కే పరిమితమయ్యానని. తన కుటుంబ పోషణకు వైకల్యం అడ్డుగా ఉందని విలపించాడు. తన భార్య ఇద్దరు పిల్లలతో ఇంట్లో గడవడం కష్టంగా ఉందని ఈ మధ్యకాలంలో నాయకులందరినీ కలిశానని పెన్షన్ కూడా రాలేదని వాపోయాడు. తన భార్య ఇళ్లలో పనిచేస్తూ తమని పోషిస్తుందని దాతలు ఉంటే ఆదుకోవాలని కోరుతున్నాడు.

మలయాళ ముద్దుగుమ్మకు
ఓ వింత ప్రశ్న

చెత్త ప్రశ్నలు ఎందుకని సమాధానమిచ్చిన మాళవిక

ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మీ శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ది కుమార్, మురళీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

వింతవ్యాధితో బాధపడుతున్న స్నేహ

ఒకప్పుడు టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ స్నేహ. 2000 నుంచి 2020 వరకు హీరోయన్ గా చాలా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో ఆకట్టుకునేది. ఎక్కడ కూడా అశ్లీలతకి చోటు లేకుండా సినిమాలలో తన పాత్రలు ఎంచుకునేది. అయితే సినిమాలలో కొనసాగుతున్న సమయంలోనే స్నేహ 2012 మే 11న ప్రసన్న అనే నటుడిని వివాహం చేసుకుంది. తమిళ సినిమా షూటింగ్‌లో కలుసుకున్న వీరు, ఆ సినిమా షూటింగ్ అయిపోయే వరకు ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం స్నేహ వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉంది. ఇక పెళ్లి తర్వాత సినిమాలు కాస్త తగ్గించిన స్నేహ సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తుంది. రామ్ చరణ్ వినయవిధేయ రామ సినినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ అనంతరం పలు హిట్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ పోషించింది. గత ఏడాది వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో 'గోట్' సినిమాలో విజయ్ దళపతి భార్యగా నటించి మెప్పించింది. టాలీవుడ్ లో సావిత్రి, సౌందర్య తరువాత అంత పద్దతిగల హీరోయిన్ గా స్నేహాకు మంచి పేరు ఉంది. కమర్షియల్ సినిమాలు ఇండస్ట్రీని ఏలుతున్న సమయంలో స్నేహ చీర కట్టుతోనే ఎక్కువగా కనిపించింది. తాజాగా స్నేహకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో స్నేహ తన భర్తతో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో తనకి ఓసీడీ ఉందని తెలిపింది. దానికి వెంటనే రియాక్ట్ అయిన స్నేహ భర్త ప్రసన్న.. అవును ఇల్లు అది బాలేదు ఇది బాలేదు అంటూ 3 సార్లు మార్చింది. ఇక ఆమె మార్చకుండా ఉన్నది నన్ను ఒక్కడినే అంటూ సెటైర్ వేశాడు.అప్పుడు స్నేహ స్పం దిస్తూ.. అవును నాకు ఇల్లు ఎప్పుడు శుభ్రంగా ఉండాలి. కిచెన్ క్లీన్ లేకపోతే అస్సలు ఊరుకోను. ఈ ఓసీడీ సమస్య అరుదైనదే అయిన అంతగా భయపడాల్సిన పని లేదు అంటూ స్నేహ అప్పట్లో చెప్పుకు రాగా, ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.

అప్పుడు నేను తప్పు చేశాను..
ఇప్పుడు మానేశా : సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమద్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. దాంతో పోలీసులు కూడా సోషల్ మీడియా ఇన్ఫులెన్సర్స్ కు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు.

రాయలసీమ నేపథ్య
కథలో అక్కినేని అఖిల్

కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్న పూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

100 పర్సంట్ స్ట్రైక్‌రేట్ సాధించిన హీరోనాని

నాని ఏపీ 2024 ఎలక్షన్స్ తర్వాత హండ్రెడ్ పర్సంట్ స్ట్రైక్ రేట్ అనే పదం బాగా వినిపించింది. పవన్ కళ్యాణ్ పార్టీ పోటీ చేసిన 21 స్థానాలలో గెలుపొందడంతో ఈ పదం ఎక్కువగా వినిపించింది. నిజంగా ఇది ఒక అద్భుతం. అయితే ఇలాంటి స్ట్రైక్ రేట్ దర్శకుల విషయానికి వస్తే రాజమౌళి, అనీల్ రావిపూడి సాధించారు. ఇక నిర్మాతగా హీరో నాని ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం. హీరోగా మంచి ఇమేజ్ ఉన్న నాని వాల్ పోస్టర్ బ్యానర్ స్థాపించి నాని నిర్మాతగా మారాడు. తన అభిరుచికి తగిన కథల్ని ఎంచుకొని కొత్త టాలెంట్‌ని ప్రోత్సహిస్తున్నారు. 'అ' లాంటి కథని తెరపైకి తీసుకొచ్చి తనలో ఎంత దమ్ముందో నిరూపించాడు. ప్రశాంత్ వర్మ అనే దర్శకుడిని అ సినిమాతో పరిచయం చేసి ఇండస్ట్రీకి ఓ మంచి దర్శకుడిని కూడా అందించాడు. ఇక నాని నిర్మాణంలో వచ్చిన హిట్ 1, హిట్ 2 సినిమాలు కమర్షియల్ గా మంచి విజయాల్ని అందించాయి. శైలేష్ కొలను అనే దర్శకుడు ఈ సినిమాలతో తనలోని సత్తా చూపించాడు. ఇక త్వరలో హిట్ 3 చేయబోతున్నాడు. దానికి ముందు కోర్ట్ అనే సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు నాని .పరిమిత వనరులతో తీసిన ఈ సినిమా ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తుంది. సినిమాపై ఎంత నమ్మకం ఉంటే రెండు రోజుల ముందే నాని ప్రీమియర్స్ వేస్తాడు. కోర్ట్ నచ్చకపోతే హిట్ 3 కూడా చూడకండి అని ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు నాని. ఎంత ధైర్యం ఉంటే ఇలాంటి స్టేట్‌మెంట్ ఇస్తారు.అయితే కోర్టు హిట్ అయింది కాబట్టి సరిపోయింది కాని లేదంటే నానిని సోషల్ మీడియాలో గట్టిగా ట్రోల్ చేసేవారు. ఆ ప్రభావం 'హిట్ 3' పై కూడా ఉండేది. ఏది ఏమైన వరుసగా నాలుగు విజయాలతో నిర్మాతగా 100 స్ట్రయిక్ రేట్ సాధించాడు నాని. ఈ సినిమాలన్నీ ఒక ఎత్తు. రాబోతున్న హిట్ 3 మరో ఎత్తు అని చెప్పాలి.

కేబీసీ హోస్ట్‌కు అమితాబ్ గుడ్‌బై

- ఐస్ లేదా షారూఖ్‌లో ఒకరు..?

కౌన్ బనేగా కరోడ్ పతి ఈ షో ఆధారంగానే పలు భాషలలో ఇలాంటి షోలు రూపొంది మంచి సక్సెస్ అయ్యాయి. అయితే హిందీలో బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వస్తోన్న ప్రముఖ క్విజ్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి ఎంతో మందికి మంచి వినోదం పాటు విజ్ఞానం కూడా అందించింది. హోస్ట్ సీట్‌లో అమితాబ్ బచ్చన్ తప్ప మరో సెలబ్రిటీని ఎవరు కూడా పెద్దగా ఊహించుకోలేకపోయారు. ఇటీవలే 16వ సీజన్ పూర్తి కాగా.. ఈ షో హోస్ట్ నుంచి అమితాబ్ తప్పుకుంటారనే వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేశాయి. బిగ్ బి ఈ షోను వీడుతున్నట్లు వార్తలు రావడంతో అభిమానుల గుండె పగిలినం పని అయింది. అయితే ఒకవేళ అమితాబ్ బచ్చన్' నుంచి వెళ్ళిపోతే ఆయన స్థానంలో షారూఖ్ ఖాన్ లేదా ఐశ్వర్యరాయ్ హోస్ట్‌గా వస్తారని కూడా ప్రచారం జరిగింది. గత కొద్ది రోజులుగా ఇలా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిగ్ బీ క్లారిటీ ఇచ్చేశారు. 16వ సీజన్ చివరి ఎపిసోడ్‌లో మాట్లాడిన ఆయన ఎమోషనల్ స్పీచ్ ఇస్తూ అన్ని రూమర్స్‌కి చెక్ పెట్టారు. గత 16 సీజన్లలో కౌన్ బనేగా కరోడ్‌పతి విశేష ఆదరణ పొందింది. నేను హోస్ట్‌గా వ్యవహరించిన ప్రతిసారీ ఆడియన్స్ నుంచి నాకు ఎంతో ప్రేమ మద్దతు లభించింది. గత 25 ఏళ్లుగా మమ్మల్ని అదే ప్రేమ, మద్దతు నిలబెట్టింది. ఈ 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం నిజంగా విజయవంతమైందని నేను నమ్ముతున్నాను. ఇక లేడిస్ అండ్ జెంటిల్మెన్ వచ్చే సీజన్‌లో మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. మీ కృషిని నమ్మండి, కలలని సజీవంగా ఉంచుకోండి. ఎక్కడ ఆగకండి, ఎవరికి తలవంచకండి. మీరు ఇప్పుడు ఎలా ఉన్నారో అలానే ఉంటే వారు విలువైన వారు. నిష్క్రమిస్తున్నాను. తిరిగి వచ్చే సీజన్‌లో కలుద్దాం అని అమితాబ్ బచ్చన్ అనడంతో వచ్చే సీజన్‌కి కూడా ఆయనే హోస్ట్‌గా ఉంటారని అందరికి ఓ క్లారిటీ వచ్చేసింది. ఇక అమితాబ్ విషయానికి వస్తే 80 ఏళ్ల వయస్సులో కూడా చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నారు.షోలు, సినిమాలతో సందడి చేస్తున్నారు. గతేడాది ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో మెప్పించిన ఆయన రజినీ వేట్టయాన్ సినిమాలో జస్టిస్ సత్యదేవ్‌గా కనిపించి అలరించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741